# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 8, ఏప్రిల్, 2023 | 16 పేజీలు


## ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ



16లో.. ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య

### రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33

సహర్
ఉ॥ 04 : 39



# వెన్నువిరిగిన మొక్కజొన్న

## భారీగా పడిపోయిన పంట ధరలు



2లో..

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్ :

గత రెండు సంవత్సరాలుగా మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర రావడంతో ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న పంట వైపుగా మొగ్గు చూపారు. పంట దిగుబడి పెరగడంతో వ్యాపారులు ఒక్కసారిగా రేటును తగ్గించారు. వానాకాలంలో క్వింటా రూ.2250లకు కొనగా ఇప్పుడు మాత్రం క్వింటా రూ.1800 లకే తీసుకుంటున్నారు.అయితే తెలంగాణాతో పాటు ఎపిలో కూడా మొక్కజొన్న పంట అధికంగా పండించడంతో డిమాండ్ పడిపోయింది.

# కోట్ల నిధులు పనికి రాని పనులు!



- ఐలాపురం అడవుల్లో వాగుపై వంతెన నిర్మాణం
- రెండు దఫాలుగా కూలిన పునాదుల పనులు
- ఇటు అడవి శాఖ, అటు సంబంధిత శాఖ అధికారులు కుమ్మక్కయ్యారా ..?
- చిన్నవాగుపై పెద్ద వంతెన అవసరమా ..?

2లో..

తాడ్వాయి, ప్రభాతవార్త :

ఏజెన్సీ గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో వాగులపై వంతెన నిర్మించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించింది. ఈ క్రమంలో తాడ్వాయం మండలం ఊరట్టం మీదుగా సమీపంలోని ఐలాపురం గ్రామానికి వెళ్ళాలంటే వాగు దాటాల్సి వస్తుంది. దీనిపై వంతెన నిర్మాణం కోసం వారం రోజుల క్రితం పనులు ప్రారంభించారు.

# మండుతున్న ఎండలు



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త

గత కొద్దిరోజుల నుండి బానుడు భగభగ మంటూ నిప్పులు కక్కుతున్నాడు.. ఎండవేడికి ప్రజలు అల్లాడుతున్నారు.. జిల్లాకేంద్రంలో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు రోడ్లన్ని నిర్మానుష్యంగా మారుతున్నాయి. అయితే జిల్లాలో ఎండతీవ్రతతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ బయటకు రాకుండా ఇళ్లలో ఉండాల్సి వస్తుంది.

## వాడగళ్ల వానకు పలు గ్రామాల్లో భారీగా నష్టం



16లో..

కొత్తగూడ, ప్రభాతవార్త

మండలంలోని దుర్గారంలోని గుండ్రపల్లిలో, వేలుబెల్లి, ముష్టి, గ్రామపంచాయతీలోని పలు గ్రామల్లోని శుక్రవారం సాయంత్రం ఈదురు గాలితో అకాలవర్షం పడడంతో విద్యుత్ స్థంబాలు విరిగిపోయాయి.




# వెన్నువిరిగిన మొక్కజొన్న



(మొదటి పేజీ తరువాయి..)

2019=20సంవత్సరంలో ప్రభుత్వమే కొనుగోలు చెయ్యగా అప్పుడు క్వింటాకు రూ.1775 రూపాయలుగా తీసుకోగా తర్వాత డిమాండ్ పెరగడంతో ప్రయివేట్ వ్యాపారులు ముందుకు రావడంతో 2020=21లో క్వింటాకు రూ.2021, రూ 2300వరకు పెరిగింది. ఈ వానాకాలం పంటకు కూడా క్వింటాకు రూ. 2250 వరకు రేటుతో వ్యాపారులు తీసుకోవడంతో ఈ మొక్కజొన్న పంటపై రైతులు అసక్తిచూపడం గతంలో కంటే అదనంగా రెండు రాష్ట్రాల్లో కలిపి30 శాతం అదనంగా పంట దిగుబడి రావడంతో వ్యాపారస్తులు గతంలో ఉన్నరేటుకు తీసుకోవడానికి ముందుకు రాకపోవడంతో రైతులు తలలు పట్టుకున్నారు. గత మూడు సంవత్సరాలుగా రేటు పెరగడమే తప్ప,తగ్గిన దాఖలాలు లేకపోవడంతో ఈసారికూడా రేటు అనుకూలంగానే ఉంటుందని బావించిన రైతులకు ఊహించని షాకైంది. ఎకరానికి రూ 34000 వరకు ఖర్చువస్తుంది దిగుబడి 25క్వింటాలవరకు రావండంతో రైతుకు ఖర్చులుపోను రూ. 26వేలవరకు మిగులు రావడంతో రైతులు సంతోషంగానే ఉండేవారు. ఎందుకంటే ప్రతి రైతు తక్కువలో తక్కువ 10 ఎకరాలకుపైననే మొక్కజొన్న పంటపండింస్తారు. నీటి కొరత ఉంటే ఎకరానికి 20క్వింటాళ్లు నీరు సమృద్ధిగా ఉంటే 25క్వింటాళ్లుగా దిగుబడి వస్తుంది.ఈ మొక్కజొన్నలను కోళ్లపారాలకు, బీర్లకంపెనీకి, అయిల్ కంపెనీలకు ఇతర అవసరాలకు ఉపయోగిస్తారు. దీంతో డిమాండ్ బాగానే ఉండేది. ఈ యాసంగిలో దిగుబడి ఎక్కువగా రావడంవల్లనే రేటుపడిపోయిందని పెర్టిలైజర్ వ్యాపారులు తెలిపారు. రైతులకు మొత్తం పంటచేతికివచ్చెదాక పూర్తిపెట్టుబడి పెర్టిలైజర్ షాపు యజమానియే పూర్తిగా భరించి పంటచేతికివచ్చిన తర్వాత మార్కెట్ రేటుకు తీసుకుని తాను పెట్టిన పెట్టుడితో పాటు వడ్డీకూడాఅంటే కొందరు రూ.2 మరికొందరురూ.3 రూపాయలుగా తీసుకుని మొత్తంపోను మిగిలిన డబ్బులు రైతులకు ఇస్తారు .ఇది గత అనేక ఏండ్లుగా కొనసాగుతున్నది. ప్రభుత్వ అప్పులు దొరకక రైతులు ప్రయివేట్ వ్యాపారులనే అశ్రయిస్తారు. ఈసారి రేటు పూర్తిగా తగ్గటంతో రైతులకు ఏమి మిగలక పోగా వడ్డీడబ్బులు రైతు ఇంటి నుండే ఇవ్వాల్సి వస్తుంది. కాని రైతు తన వద్దలేకనే గదా అప్పుచేసింది. ఈ రేటుతో అప్పుతీరక పోగా వ్యాపారి మరల ఈవడ్డీడబ్బులకు సంబందింది కాగితం తిరగరాయించుకొని ఈవడ్డీకి మరలవడ్డీకట్టాల్సి వస్తుంది. ఇక రైతు అప్పుల ఊబినుండి బయటపడటంకష్టమే. అయితే రైతులు వ్యాపారులవద్ద ఇచ్చె వడ్డీవిషయం ఎవ్వరికిచెప్పరు ఒక వేళ్ల చెబితే ఎవ్వరైనా రైతుతరుపు వెళ్లి అడిగితే మరల అప్పు పుట్టదు అనే భయం కూడా రైతుల్లో ఉండటంతో ఇది అంతా గుప్పుచప్పుడుకాకుండానే ఈ



వడ్డీవ్యాపారం సాగుతూనే ఉన్నది. ఒక వేళ్ల ప్రభుత్వమే రైతుల వ్యవసాయ పంటకుపెట్టుడిపెట్టడానికి ముందుకు వస్తే ప్రయివేట్ వ్యాపారులను అశ్రయించరు అలా ముందుకు వచ్చిరైతులను అదుకునే సహాసం ప్రభుత్వం చేస్తుందా అనేదే ప్రశ్న. ఒక్క సారిగా రేటు తగ్గటంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తున్నది. ముందస్తుగా ఈ సారి క్వింటాకు రూ 1800 వందలుగానే రేటు నిర్ణయించి ఉంటే అనేక మంది రైతులు మరొక పంటవైపుగా మొగ్గుచూపేవారు. కాని ఊహించని విదంగా రేటు క్వింటాకు రూ. 450కి పడిపోవడంతో రైతులు నిరాశలో ఉన్నారు.రైతు ప్రభుత్వంగా చెప్పుకుంటున్న సియం చొరవతీసుకుని కనీసం గత వానాకాలం రేటు కైనా వ్యాపారులు తీసుకునే విదంగా వత్తిడి పెంచి రైతులను అదుకోవాలని కోరుతున్నారు.



# కోట్ల నిధులు పనికి రాని పనులు!



(మొదటి పేజీ తరువాయి..)

కందకంలో నీళ్ళు ఊరడం వల్ల సిమెంట్ కాంక్రేట్ పనులు రెండు దఫాలుగా కూలి పోయాయి. సామాగ్రి అంతా నీటి పాలయ్యింది. నిధులు దుర్వినియోగం చేసినట్లుగానే పనులు అవుతున్నాయి. మేడారం మహాజాతర సందర్భంగా పొరుగు రాష్ట్రాలైన కాళేశ్వరం అవతలి నుండి మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, జార్ఖండ్ ఆయా ఏరియాల నుండి జాతరకు భక్తులు వాహనాల ద్వారా ఐలాపురం మీదుగా ఊరట్టం ద్వారా మేడారం చేరుకుంటారు. దేవతలను దర్శించుకుని మూడు రోజుల పాటు మేడారంలో విడిది చేసి జాతర అంతరం తిరిగి వెళ్తారు. వేలాది మంది భక్తులకు వచ్చేందుకు మాత్రమే వంతెన దోహదపడుతుంది. అనంతరం ఈ వంతెన నిరుపయోగంగా ఉంటుంది. ఊరట్టం నుండి ఐలాపురం రోడ్డు నిర్మాణం సక్రమంగా లేదు. సంబంధిత అధికారులు మెరుగైన రోడ్డు వేస్తే గిరిజనులకు రవాణా సౌకర్యం కలుగుతుంది. వాగుపై చిన్నగా వంతెన నిర్మిస్తే కానీ సంబంధిత శాఖ అధికారులు కాంట్రాక్టర్‌లు కుమ్మకై పెద్ద వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక పంపించారు. ఈ ప్రదర్శన సరైంది అంనుకుని ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఆ నిధులతో పనులు చేస్తున్నారు.

## భద్రాద్రి రామయ్య సేవలో ఆంధ్రప్రదేశ్ హై కోర్ట్ న్యాయమూర్తి సుజాత



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి సుజాత దర్శించుకున్నారు. న్యా యమూర్తి సుజాత భద్రాచలం చేరుకోగానే భద్రాచలం జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు న్యాయమూర్తి నీలమ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. అదేవిధంగా దేవస్థానంలోకి రాగానే దేవస్థాన అర్చకులు, అధికారులు వేదపండితులు మేళతాళాలు మంగళవాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా దేవస్థానంలోని శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు పండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. దేవస్థాన అధికారులు శాలువాతో ఘనంగా సత్కరించి, భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి మెమోంటోను బహూకరించారు.

## భద్రాద్రి రామాలయం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదానానికి విరాళం

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదానానికి విజయవాడ వాస్తవ్యులు రవెళ్ళ సతీష్, హేమసుధ దంపతులు వారి కుమారులు కుమార్తెలు అయిన ఆర్.రతకరస్యా,ఆర్.నిత్య నందిని,ఆర్.వెంకటనందన్‌ల పేరున ఒక్కొక్కరి తరుపున రూ.1,01,116ల చొప్పున రూ.3,33,348లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి కార్యాలయంలో కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీకి అందజేశారు. శుక్రవారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన వీరు దర్శనానంతరం ఈ విరాళాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేద పండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

# సింగరేణి సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకం

**- ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**- పరిసర గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07ః

సింగరేణి సంస్థ సామాజిక బాధ్యత స్ఫూర్తిదాయకమని, ఈ ప్రాంతం అభివృద్ధి కోసం సీఎస్ఆర్ నుంచి అనేక నిధులు ఖర్చుచేస్తుందని ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతరావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండల కేంద్రంలో సింగరేణి సంస్థ సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృద్ధి చేసిన పలు కార్యక్రమాలను ప్రారంభించి మాట్లాడారు. మణుగూరు జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు నందు రూ.29లక్షలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల నందు రూ.23లక్షలతో అభివృద్ధి పనులు నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ స్కూలు, కళాశాలల్లో మౌళిక వసతుల కల్పనకు, అభివృద్ధి పనులకు పెద్దమొత్తంలో సింగరేణి యాజమాన్యం నిధులు ఖర్చుచేయడం ప్రశంసనీయమన్నారు. ఈ ప్రాంత అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అనంతరం సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ మాట్లాడుతూ.. సింగరేణి సంస్థకు వచ్చిన లాభాల్లో సంస్థ అభివృద్ధితో పాటు కార్మికుల సంక్షేమానికి, స్థానిక పట్టణ అభివృద్ధికి కూడా సమప్రాధాన్యత ఇస్తుందన్నారు. పరిసర గ్రామాలు, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు అంతర్గతరోడ్లు, తాగునీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలవంటి అభివృద్ధిపనులు చేపట్టడం జరుగుతుందన్నారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధుల ద్వారా జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూలు, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో రూ.52లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, ఎంపీపీ కారం



విజయకుమారి, ఎంపీటీసీ సభ్యులు రమ్య, సర్పంచ్ బచ్చల భారతి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎం డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీరు నర్సిరెడ్డి, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఈఈ ప్రవీణ్, పర్సనల్ ఆఫీసర్ రామేశ్వరరావు, సెక్యూరిటీ ఆఫీసర్ అబ్దుల్ షబ్బీరుద్దీన్, మణుగూరు మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, రామిరెడ్డి, జావిద్‌పాష తదితరులు పాల్గొన్నారు.

# భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

**నల్లబెల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

చిన్న చిన్న ఇంట్లో గొడవలతో భార్య కాపురానికి రావడం లేదని మనస్థాపం చెందిన పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని శనిగరం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం మండలంలోని శనిగరం గ్రామానికి చెందిన మొద్దు అనిల్(27) మండల కేంద్రానికి చెందిన లతతో వివాహం జరిగింది. వీరిద్దరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో సంసార జీవితంలో భార్య భకర్తలిద్దరికి తరుచు గొడవలు రావడంతో మృతుని భార్య లత తల్లిగారింటి వద్దే రెండు సంవత్స రాలుగా ఉండటంతో గురువారం భార్యను తీసుకురా వడానికి అత్తారింటికి వెళ్లిన అనిల్ భార్యను కాపురానికి పంపించమని అత్తారింటి వాళ్లను కోరారు. దీంతో తనను తరుచు ఇబ్బందులకు గురి చేసి చాలా సార్లు యాతన పెట్టాడని ససేమిరా కాపురానికి



రాను అని భార్య లత పేర్కొనడంతో మనస్థాపం చెందిన అనిల్ అత్తవారింటి సమీపంలోని రోడ్డు మీద గుర్తు తెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన సమీప వ్యక్తులు, కుటుంబ సభ్యులు చికిత్స నమిత్తం వరంగల్ ఎంజిఎంకు తరళించి చికిత్స చేయించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. మృతుని తల్లి రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ సురేష్‌నాయక్ పేర్కొన్నారు.

# బొల్లికొండలో ఉచిత మెగా వైద్యశిబిరం

**నెక్కొండ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మండలంలోని బొల్లికొండ గ్రామంలో గ్రామీణ ఆదర్శ వైద్యుడు కొండపల్లి వారి చొరవతో శ్రీహిత హాస్పిటల్ హన్మకొండ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సుమారు 200 మందికి షుగర్, బీపీ, కీళ్లు, మోకాళ్లు, నడుము నొప్పులు, ఇతర సమస్యలకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం వైద్యుడు పాశం నాగరాజు మాట్లాడుతూ మధుమేహం, బీపీ ఉన్నవారికి కంటికూపు సంబంధిత సమస్యలతో గుండె సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాధముందని అందువల్ల ఎలప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యులను సంప్రదించి మందులు సరిగ్గా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవీన్, రాకేష్, సాయి, శ్రీహిత హాస్పిటల్



సిబ్బంది, వెంకటాపురం గ్రామీణ వైద్యుడు కొండపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు బట్టల సంచులు పంపిణీ చేసిన బొద్దుల

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ శుక్రవారం బట్టల సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలను నిర్మూలించినందుకు ప్లాస్టిక్ రైతు సమాజం కోసం గ్రామాల్లో బట్టల సంచులను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కేసీఆర్ సేవలను జిల్లా అధ్యక్షుడు దండే వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య, కేసీఆర్ సేవాదళ్ మండల



అధ్యక్షుడు బింగి రాజు పాల్గొన్నారు.


# అంబేద్కర్ నగర్‌లో చోరీ..

**- 77గ్రాముల బంగారం, 80వేల నగదు అపహరణ**

**- రూ.95వేల విలువైన ఆపిల్ ఐపాడ్**

**జనగామ టౌన్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాకేంద్రంలో గుర్తుతెలియని దొంగల హల్‌చల్‌తో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. తాళంవేసి ఉన్న ఇంటి తాళాలుపగులగొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు ఇంట్లోని వస్తువులను చెల్లాచెదురు చేయడమే కాకుండా బంగారం నగదు అపహరించిన సంఘటన జనగామ పట్టణంలోని అంబేద్కర్‌నగర్‌లో శుక్రవారం ఉదయం వెలుగుచూసింది. బాధితుడు మెరుగు భవానందరెడ్డి పోలీసులకు చేసిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... మెరుగు భవానందరెడ్డి తన కుటుంబంతో కలిసి గురువారం ఉదయం 10.30గంటల సమయంలో ఇంటికి తాళంవేసి హైదరాబాద్‌కు వెళ్లినట్లు తెలిపారు. వెళ్లినరోజు అక్కడే ఉండగా 7వ తేదీన శుక్రవారం ఉదయం 7గంటల ప్రాంతంలో తమ పక్క ఇంటిగల వ్యక్తి లకావత్ రాములు ఫోన్‌చేసి గేటుకు తాళంవేసి ఉందికానీ ఇంటితాళం తీసి ఉందని తెలియచేశాడని వెంటనే తాను తన ఫ్యామిలీతో ఇంటికి వచ్చి చూసే సరికి ఇంటి మెయిన్‌డోర్ తాళం పగులగొట్టబడిందని, ఇంట్లోకి వెళ్లేసరికి బెడ్‌రూమ్‌కు సంబంధించిన లాక్స్, ఇంట్లో ఉన్న కప్‌బోర్డులు పగులగొట్టి గుర్తుతెలియని వ్యక్తులు కబోర్డులోని చీరలను, ఇంట్లోని సామాను చిందరవందర పడేశారని, కబోర్డులో ఉన్న 18గ్రాములు విలువైన గోల్డ్‌చైన్‌లాకెట్, 6గ్రాముల చిన్న చైన్,



8గ్రాములుగల రెండు వేలిఉంగరాలు, రెండుగ్రాములు గల డైమండ్‌రింగ్, 9గ్రాముల మూడుజతల కమ్మలు, నాలుగు గ్రాములు గల గోల్డ్‌సాయిబాబా లక్ష్మీదేవి లాకెట్లు, 12గ్రాములు కల గోల్డ్ కాయిన్స్, 9గ్రాములుగల బ్రాస్‌లెట్, 9గ్రాములు గల నల్లపూసల తాడు తో మొత్తం 77గ్రాములు బంగారం వాటి విలువ రూ.4లక్షల ఉంటుందని, అలాగే రూ.80వేల నగదు, రెండు ఆపిల్ ఐపాడ్‌లు ఒకటి 60వేల విలువైనది, మరొకటి 35వేల విలువైనది(సీలు తీయనిది) దొంగిలించినట్లు తెలిపారు. మొత్తం దొంగిలించబడిన వస్తువుల విలువ సుమారుగా రూ.5.75లక్షల మేర ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రఘుపతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నేరాలు-దారుణాలు

# షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణంలోని శివాజీ రోడ్‌లో ట్రాన్స్ఫర్మర్ హెవీ లోడ్ వల్ల పలు ఇండ్లలో ఎలక్ట్రికల్ వస్తువలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. గొల్ల సతీష ఇంట్లో పూర్తిగదగ్ధమైన టీవీ, లాప్ టాప్, కంప్యూటర్, పూర్తిగా దగ్ధమైన 1,60,000 రూపాయల నగదు, స్టడీ సర్టిఫికెట్స్ మరియు గృహోపకరణాల వస్తువులు. ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పిన ఫైర్ సిబ్బంది.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన టీఆర్ఎస్ నాయకుడు



**నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

ఇటీవల కమ్మలపల్లి గ్రామానికి చెందిన సాంబరాతి మల్లేషం కుమారుడు వివేక్ మృతిచెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాపశెట్టి రాజు, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, తడిగొప్పుల మల్లేషం, రాజేందర్, క్రాంతి, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను బాధ్యుల్ని చేయడం సరికాదు

**నెక్కొండ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

హింది పేపర్ లీకేజికి ఉపాధ్యాయులను బాధ్యులుగా చేయడం సరైంది కాదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిబిఎఫ్) మండల బాధ్యులు భూక్య బాలాజీ అధ్యక్షతన నెక్కొండలోని ప్రాథమిక పాఠశాల(డీబీఎఫ్) సభ్యులు అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బానోతు జాన్‌నాయక్ మాట్లాడుతూ హనుమకొండ జిల్లా మండలం కమలాపూర్ పాఠశాలలో హింది పేపర్ లీక్ కావడంలో సబియా ముదావత్, అనే ఉపాధ్యాయురాలికి ఎలాంటి సంబందం లేదన్నారు. ముందస్తుగానే వేసుకున్న పథకం ప్రకారమే కిటికి వద్ద కూర్చున్న విద్యార్థి వల్లనే పేపర్ బయటకు వచ్చిందని దీనికి ప్రధానంగా భద్రతా వైఫల్యమే కారణమని, ఇందులో ప్రభుత్వ ఉపాధ్యాయును బాధ్యులుగా చేయడం సరికాదని పేర్కొన్నారు. ఉపాధ్యాయురాలిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే డిబిఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు పాల్పడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీబీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్యామ్‌సుందర్, జి.కుమారస్వామి, బి.రాజు, జి.స్వామి తదితరులు పాల్గొన్నారు.



# రాజు నాయక్ మృతికి కారకులైన ఫారెస్టు అధికారులను అరెస్ట్ చేయాలి

-లంబాడి హక్కుల, గిరిజన విద్యార్థి సమాఖ్య సంఘాల డిమాండ్

మల్హర్‌రావు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన భూక్య రాజు నాయక్ మృతికి కారణమైన అటవీ శాఖ అధికారులను వెంటనే అరెస్ట్ చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అజ్మీర పూల్‌సింగ్, గిరిజన విద్యార్థి సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర నవీన్ నాయక్‌లు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ..అటవీశాఖ అధికారుల వేధింపులు



తాళలేక మనోవేదనకు గురై రాజునాయక్ మృతి చెందాడన్నారు. 2006అటవీ హక్కుల చట్టం ప్రకారం అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం జారీ చేసిన హక్కు పత్రాలు ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు హక్కు పత్రాలు ధిక్కరించి రాజునాయక్‌ను గత పదిహేను సంవత్సరాలుగా నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అటవీశాఖ అధికారుల వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రాణాల నుంచి బయటపడ్డాడని అన్నారు. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలోని ఎస్టీ కమీషన్‌కు సైతం ఫిర్యాదు చేయగా మరోమారు ఫారెస్ట్ అధికారులు వేధింపులకు గురి చేయడం వల్ల మనోవేదనకు గురై రాజు గుండె ఆగి మృతి చెందాడని ఆవేదన వ్యక్తం చేశారు. రాజునాయక్ కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం న్యాయం చేసి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా, నాలుగు ఎకరాల భూమితో పాటు మృతికి కారణమైన అటవీ అధికారులను విధుల నుంచి తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

## బిసీ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా ఉపాధ్యక్షునిగా కుమార్ యాదవ్

మల్హర్‌రావు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిసీ వర్కింగ్ జర్నలిస్ట్ ఉపాధ్యక్షునిగా మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్(నవ తెలంగాణ)ను నియామకం చేసినట్లుగా జిల్లా అధ్యక్షుడు సామల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు సామంతుల శ్యామ్ ఈసందర్భంగా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. తమ ఎన్నికకు సహకరించిన జిల్లా ప్రధాన కార్యదర్శి పావుశెట్టి శ్రీనివాస్, కోశాధికారి పశుల రాజు, బెల్లం తిరుపతి, అడ్డగట్ల శ్రీధర్‌తో పాటు జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నమ్మకంతో ఈబాధ్యత అప్పజెప్పిన తాను జర్నలిస్టుల హక్కుల కోసం యూనియన్‌లకు అతీతంగా తనవంతుగా పోరాటం చేస్తానని ఎన్నికైన కుమార్ యాదవ్ తెలిపారు.

## టిప్పర్ ఢీకొట్టి వన్యప్రాణులు మృతి..!

-సంఘటన స్థలాన్ని పరిశీలించిన అటవీ అధికారులు

-సంబంధికులకు నోటీసులు జారీ చేయనున్నట్లు వెల్లడి

మల్హర్‌రావు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని కొయ్యూరు-మల్లారం గ్రామాల అటవీ సమీపంలోని ప్రధాన రహదారిపై ఒగుర్తు తెలియని లారీ అతివేగంగా వెళ్తూ సుమారు ఆరు అడవిపందుల మృతికి కారణమైన సంఘటన శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. కొయ్యూర్ రేంజర్ కిరణ్ కుమార్, తాడిచర్ల సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డి పూర్తి కథనం ప్రకారం..తాడిచర్ల ఓసిపి నుంచి భూపాలపల్లి కాకతీయ పవర్ ప్లాంట్‌కు బొగ్గును తరలిస్తున్న లారీలతో పాటు మల్లారం క్వారీ నుంచి ఇసుక తరలిస్తున్న లారీలతో ఒగుర్తు తెలియని ఓటిప్పర్ అతివేగంతో అడవిపందుల మంద రోడ్డు దాటుతున్న క్రమంలో పందులను ఢీకొట్టినట్లుగా తెలుస్తున్న ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదంపై క్వారీ యజమానికి, ఓసిపి అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం అయితే అటవీ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## అటవీ అధికారులను కఠినంగా శిక్షించాలి

-జిల్లా నాయకులు రూబీన్ నాయక్

మహాముత్తారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మల్హర్‌రావు మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో భూక్య రాజు నాయక్ తన భూమి తాను 2009నుండి సాగు చేసుకుంటుండగా అటవీ అధికారులు అడ్డుకొని రాజు నాయక్ అనేక ఇబ్బందులు పెట్టారని గిరిజన సంఘం జిల్లా నాయకులు రూబీన్ నాయక్ ఆరోపించారు. దీంతో గత కొన్ని రోజులుగా తీవ్ర మనస్థాపానికి గురైన రాజు నాయక్ గుండె పోటుతో మరణించడం జరిగిందన్నారు. రాజు నాయక్ మరణానికి కారణమైన అటవీ అధికారులను శిక్షించి, రాజు నాయక్ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



## ఉపసర్పంచ్ రాజబాబుకు సర్పంచ్ బాధ్యతలు

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాత్‌పల్లి సర్పంచ్ దుర్గం వెన్నెల గత కొన్నాళ్లుగా గ్రామ సభలకు, పంచాయతీ వార్డు సభ్యుల సమావేశాలకు మాత్రమే హాజరౌతున్నారని తెలిపారు. సర్పంచ్ గ్రామ పంచాయతీలో, గ్రామంలో అందుబాటులో ఉండడం లేదని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ నివేదికను సమర్పించినట్లు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా పరిపాలన సౌలభ్యం కోసం తాత్కలిక సర్పంచ్‌గా గుండ్రాత్‌పల్లి ఉపసర్పంచ్ ఎన్.రాజబాబుకు బాధ్యతలు అప్పగించినట్లు మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య వెల్లడించారు.

## గులాబి గూటికి కర్రు నాగయ్య

-సాధరంగా ఆహ్వానించిన మంత్రి కొప్పుల ఈశ్వర్

కాటారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో కాటారం మండలం ఒడిపిలవంచకు చెందిన కర్రు నాగయ్య బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి-రాకేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి కండువా కప్పుకున్నారు. గతంలో మంథని ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలై కాంగ్రెస్ పార్టీలో చేరి ఎట్టకేలకు బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి గూటికి చేరుకున్నారు. పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలోని కమాన్‌పూర్ మండలంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొనగా కర్రు నాగయ్యకు గులాబి కండువా కప్పి వారిని బిఆర్ఎస్ పార్టీలోకి మంత్రి సాధరంగా ఆహ్వానించారు.

## క్రికెట్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్

చిట్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



మండలకేంద్రంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను సర్పంచ్ పూర్ణచందర్ రావు టాస్ వేసి శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ చింతల మహేందర్, కమిటీ నాయకులు రాజకుమార్, రాజేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి మహధర్నాకు భారీగా తరలి రావాలి

బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య

చిట్యాల, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



సింగరేణి బొగ్గుగనులను కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో తలపెట్టనున్న మహధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో తరలిరావాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య పిలుపునిచ్చారు. పిఎం నరేంద్ర మోడీ రాష్ట్ర పర్యటన సందర్భంగా జిల్లా కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన నేపథ్యంలో జరుగుతున్న మహధర్నా కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మల్లయ్య పిలుపునిచ్చారు.

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



కేటికే 1వ గని కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ గని మేనేజర్ వెంకట్రావుకు శుక్రవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఏఐటియుసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కార్మికులు దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను వారు వినతిలో విన్నవించారు. కావున వెంటనే సమస్యలను పరిష్కరింపజేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ గంగసరపు శ్రీనివాస్, పిట్ సెక్రటరీ మాటేటి శ్రీనివాస్, బి.కొమురయ్య, వసంత్, శాంభ, నవీన్, శివ, నరేష్, మల్లేష్, పాండే. రవి, నాగార్జున, శ్రీనివాస్, సంజీవరావు, సమ్మయ్య, తిరుపతి, రాజయ్య, మొగిలి, పిట్ కమిటీ సభ్యులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గనులపై టిబిజికెఎస్ సైరన్ సభలు

భూపాలపల్లి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



బిఆర్ఎస్, టిబిజికేఎస్‌ల ఆధ్వర్యంలో ప్రధాని రాష్ట్ర పర్యటనను నిరసిస్తూ సింగరేణి ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ నేడు శనివారం నిర్వహించ తలపెట్టిన జంగ్‌సైరన్ మహధర్నాలో సింగరేణి కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొనాలని శుక్రవారం ఏరియాలో వివిధ గనులపై ప్రచార సభలను టిబిజికేఎస్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ప్రచార సభలలో కేటికే-1లో ఏరియా ఇంచార్జ్ ఏబూసీ ఆగయ్య, నర్సింగరావు, చక్రపాణి, సదానందం, పిట్ కమిటీ నాయకులు కొప్పెర్ల రవి, అసరి శ్రీనివాస్, కిషన్, గోల్కొండ రాజు. కేటీకే-6లో మంద సంపత్, బి.కుమారస్వామి, కేటీకే-8లో బడితేల సమ్మయ్య, సమ్మిరెడ్డి, వెంకటేశ్వర్లు, రామ్‌చందర్, ఓసీ-2లో సజ్జనపు స్వామి, సమ్మిరెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్

**- ప్రభుత్వ చీఫ్‌విప్**

**దాస్యం వినయ్‌భాస్కర్**

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించి ప్రజల శ్రేయస్సును కోరడంలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. శుక్రవారం 51, 52, 59 డివిజన్ల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ చీఫ్ విప్ మాట్లాడుతూ మొదటి సీఎం కేసీఆర్ సందేశాన్ని కార్యకర్తలకు చదివి వినిపించారు. దేశంలో ఎక్కడా అమలు కాని సంక్షేమ పథకాలు కేవలం తెలంగాణలో అమలవుతున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఏ ఒక్క పథకానికి నోచుకున్న పాపాన పోలేదని అన్నారు. నేడు స్వరాష్ట్రంలో కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్‌కిట్లు వంటి అనేక వినూత్న పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. నాడు తెలంగాణలో అన్నదాత ఏడుపు, ఆకలి కేకలు ఉండేవని కానీ నేడు కేసీఆర్ రైతుబాంధవుడైన రైతును రాజును చేశాడని అన్నారు. పండిన ప్రతి గింజను కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 24గంటల కరెంట్ ఇస్తున్నామని వివరించారు. నాడు అడుగున నేడు అగ్రభాగాన ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు తెలంగాణ అభివృద్ధిలో అట్టడుగున ఉండేదని, కానీ స్వరాష్ట్రం సాధించక తెలంగాణ అభివృద్ధిలో దేశంలోనే అగ్రభాగాన నిలుస్తోందని అన్నారు. నాడు 60 ఏండ్లలో కాంగ్రెస్, టిడిపి చేయని పనులు 8 ఏండ్లలో గులాబీ జెండా కేసీఆర్ చేసి చూపారని అన్నారు. నాడు మంచి నీళ్ల గోస ఉండేది, బోరింగ్ వద్ద కొట్లాటలు, కానీ నేడు కేసీఆర్ ప్రభుత్వం ఇంటింటికి నల్లా నీరు అందిస్తోందని వివరించారు. నాడు ఆడపిల్ల బరువై తల్లిదండ్రులు బాధ పడుతుంటే చూసి బాధపడిన కేసీఆర్ నేడు ఆడబిడ్డలకు అండగా నిలుస్తూ కళ్యాణలక్ష్మీ షాదీముబారక్ కేసీఆర్ కిట్, న్యూట్రీషన్ కిట్ అమ్మబడి వంటి పథకాలు ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నాడని తెలిపారు. మేనిఫెస్టోలో లేని పథకాలు అనేక అమలు చేస్తున్నామని అన్నారు. దాదాపు 500లకు పైగా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవి, గాయకుడు, ఉద్యమకారుడు శాసనమండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ముందుగా తెలంగాణ మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు.




## ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కవి దేశపతి

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:



బీఆర్ఎస్ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కవి, గాయకుడు, ఉద్యమకారుడు శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ ముందుగా తెలంగాణ మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి, ప్రజాకవి, కాళోజి విగ్రహానికి, తెలంగాణ అమరుల స్థూపానికి, భారత రాజ్యాంగ నిర్మాత, డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లెకు ఓబిసి ఇంటింటికి బిజెపి

రాయపర్తి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



భారతీయ జనతా పీర్ట రాష్ట్రోబిసి మోర్చా పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ సూచనల మేరకు బిజెపి ఓబీసీ మోర్చా వర్ధన్నపేట మండల అధ్యక్షులు కత్తి వెంకన్న ఆధ్వర్యంలో వర్ధన్నపేట మండలంలోని చెన్నారం గ్రామంలో పల్లె పల్లెకు ఓబీసీ ఇంటికి బిజెపి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఓబీసీ మోర్చా పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓబీసీ మోర్చా కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్ పాల్గొని మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఓబీసీలకు హక్కుల చేర్చుకొని ప్రత్యేంగా జాతీయ జనతా పార్టీ బీసీలను హక్కుల చేర్చుకుని ప్రత్యేకంగా జాతీయ బీసీ కమిషన్ ఏర్పాటు చేయడమే కాకుండా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలలో ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఓబీసీలను ముందంజలో ఉంచడానికి బీసీ సామాజిక వర్గానికి చెందిన దేశ ప్రధాన కార్యదర్శి పెద్దూరి రాజకుమార్, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ కుందూరు మహేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రాయపురపు కుమారస్వామి, స్థానిక శక్తి కేంద్రం ఇంచార్జి సింధం శ్రీనివాస్, భూత్ అధ్యక్షులు పెండ్యాల రాకేష్, అమరరాజు సమ్మయ్య, కల్లెపు భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## యోగ ద్వారా సంపూర్ణ ఆరోగ్యం

**- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం లలిత్‌కుమార్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:

ప్రతిరోజు యోగా చేయడం వలన మానసిక ఒత్తిడిని జయించవచ్చునని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండవచ్చని సింగరేణి ఏరియా మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పైలెట్‌కాలనీ ఎంవీటీసీ కార్యాలయం నందు హార్ట్‌ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూట్ శ్రీరామచంద్రమిషన్, ప్రభుత్వ సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో హర్ దిల్ ధ్యాన్, హర్ దిన్ ధ్యాన్ పేరిట నిర్వహించిన యోగా మహోత్సవ ఉచిత శిక్షణా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజు యోగా చేయడం వలన ఆరోగ్యకరమైన జీవితాన్ని ఆస్వాదించవచ్చునన్నారు. మూడు రోజుల పాటు యోగా మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కార్మికులకు, ఉద్యోగులకు యోగా, ధ్యానంలో ఉచిత శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ టీవీ.రమణ, ఎంవీటీసీ మేనేజర్ నాగేశ్వరరావు, ఏటీవో లక్ష్మణ్, నోడల్ కోఆర్డినేటర్ టి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్‌ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని పురస్కరించుకుని ములకపాడు పంచాయితీలో ఉన్న కేయిన్‌పేట సీఎస్ఐ చర్చిలో క్రిస్టియన్‌లు శుక్రవారం ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తును సిలువ వేసిన సమయంలో పలికిన మాటల గురించి చర్చి ఫాస్టర్ సీ.హెచ్.సుభాకర్ క్రిష్టియన్‌లకు సందేహం ఇచ్చారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ సీనియర్ నాయకులు వై.రవికుమార్, వై.వంశీ, వై.సాయికృష్ణ, మండల పార్టీ కార్యదర్శి కారం పుల్లయ్య క్రిష్టియన్‌లకు చర్చి వద్దకు వెళ్ళి గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఐ చర్చి కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, జీ.కిషోర్, ఈ.రమావరకుమార్, పలువురు సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన పొంగులేటి

చండ్రుగొండ, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త:

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి గుడ్‌ఫ్రైడే సందర్భంగా చండ్రుగొండ మండలం గానుగపాడు సెయింట్‌పాల్ సీఎస్ఐ చర్చిలో శుక్రవారం క్రైస్తవ సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చర్చి డెవలప్‌మెంట్ కోసం తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. క్రైస్తవ సోదరులందరికీ పేరుపేరున శుభాకాంక్షలు తెలుపుతూ ఎల్లప్పుడు అండగా ఉంటానంటూ భరోసా ఇచ్చారు. అదే విధంగా గానుగపాడులోని వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ నాయకుడు జారె ఆదినారాయణ, భోజ్యా నాయక్, మాజీ జెడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## ప్రతీ కార్యకర్త కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ

**ప్రమాదవశాత్తు మరణించిన కార్యకర్త కుటుంబానికి**

**2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం**

పర్వతగిరి, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



పర్వతగిరి మండలం కమ్మలకుంట తండా గ్రామానికి చెందిన బానోతు బాలాజీ ప్రమాదవశాత్తు మరణించారు.బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వీరికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన 2 లక్షల రూపాయల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్, స్వయంగా వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులైన బానోతు శ్రీలతకి అందజేశారు.ఈ సందర్భంగా క్రియాశీల సభ్యత్వం ద్వారా 2 లక్షల రాపాచల ఇన్సూరెన్స్ చెక్కును అందజేసిన ఎమ్మెల్యే అరూరి రమేష్‌కి, ముఖ్యమంత్రి కేసీఆర్‌కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం బిలునాయక్ తండాకు చెందిన మైకుకి 1 లక్ష రూపాయలు,మరియు ఏనుల్లు గ్రామానికి చెందిన పులి ఎల్లాగౌడ్‌కి 2 లక్షల 50 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన మొత్తం 3 లక్షల 50 వేల రూపాయల విలువగల చెక్కును ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశారు.

## ప్రమాదంలో గాయపడిన హరిని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 07:

మణుగూరు మున్సిపాలిటీలోని శేషగిరినగర్‌కు చెందిన బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త బానోత్ హరి ఇటీవల ప్రమాదంలో గాయపడడంతో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు శుక్రవారం ఆయనను పరామర్శించారు. ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలమేరకు హరికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ శేషగిరినగర్ అధ్యక్షులు వేముల లక్ష్మయ్య, పార్టీ నాయకులు వేమూరి రఘు, దాసరి వెంకన్న, భూమయ్య, బుచ్చయ్య, రవి, రామకృష్ణ, బాలు, దుర్గారావు, మాధవి, సుహాసిని, జ్యోష్న, సుప్రియ, శాంతి తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధిహామిపై నేటి నుండి ఉత్తర యుద్ధం : ఎమ్మెల్యే

నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని, నియోజకవర్గంలోని రైతులందరిచే 2 లక్షల పోస్టల్ కార్డుల ద్వారా జాతీయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రికి సందేశాన్ని పంపి నిరసన వ్యక్త చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. శనివారం ఉదయం దుగ్గొండి మండలం మహ్మదాపురం గ్రామంలో పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖమాత్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు మరియు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కలిసి ప్రారంభించనున్నారు. ఇదే సమయానికి నియోజకవర్గంలోని వేరే వేరే మండలాల్లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారంగా నల్లబెల్లి మండలం (మూడు చెక్కల పల్లి), నర్సంపేట రూరల్ (రాజపల్లె), ఖానాపురం (బుధారావుపేట), చెన్నారావుపేట (పాపయ్యపేట), నెక్కొండ (పెద్ద కొర్పోలు) ప్రారంభం కానున్నాయి. ప్రజా ప్రతినిధులు మరియు నాయకులంతా కలిసి ఇట్టి ఉత్తర యుద్ధాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గంలోని రైతులంతా పార్టీలకు అతీతంగా పాల్గొని, వ్యవసాయానికి లబ్ది చేకూరాలనే న్యాయమైన డిమాండ్ కొరకు మీభాగస్వామ్యం తప్పక ఉండాలని రైతులంతా పెద్ద ఎత్తున ఇట్టి ఉత్తర యుద్ధంలో పాల్గొనాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గతంలో అనేక సార్లు అసెంబ్లీలో ఇదే అంశంపై పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడి, అసెంబ్లీ వేదికగా ఇట్టి సందేశాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపాలని సభికులందరిచే తీర్మానం చేయించినప్పటికీ ఇప్పటివరకు కేంద్రం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం దుర్మార్గనం. గౌరవనీయులైన కేంద్ర జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖమంత్రికి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి రూ.30 వేల కోట్లునిధులు తగ్గించడంలో ఉపాధి హామీ పనిదినాలు తగ్గాయి. వ్యవసాయ కూలీకి రోజుకు 257 ఇవ్వాలని చట్టం ఉన్నప్పటికీ ఏ ఒక్క కూలికి 100లకు మించడం లేదు. పని ప్రదేశాల్లో కనీస మౌలిక సదుపాయాలైన (టెంట్, మంచినీరు, గడ్డపారలు, పారలు, తట్టలు) అందించటం లేదు. కనీస వేతన చట్టం ప్రకారం 8 గం.లు పని చేసిన కూలికి 480 ఇవ్వాలని ఉన్నప్పటికీ ఉపాధి హామీ కూలీలకు మాత్రం కనీస కూలీ అందటం లేదు. ఆన్‌లైన్ సిస్టమ్ పెట్టడం వల్ల గ్రామీణ మరియు అటవీ ప్రాంతాల్లో సిగ్నల్స్ లేకపోవడంతో ఉ.10 గం.లకు మరియు సా.4 గం.లకు కంప్యూటర్‌లో అప్లోడ్ చేయాలని నిబంధన ఉండటం వల్ల కూలీలు పనులకు దూరం అవుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలనే అసెంబ్లీ తీర్మాణాన్ని అమలు చేయాలి. సన్న, చిన్న కారు రైతులు ఎక్కువగా ఉన్న గ్రామీణ ప్రాంతలతో కూలీలుగా వారే ఉంటున్నారు, కాబట్టి వ్యవసాయాన్ని అనుసంధానం చేయటం వల్ల రైతులకు, కూలీలకు గిట్టుబాటు అవుతుంది. పంట స్థాయిని బట్టి ఎకరానికి కూలీ టోకెన్స్, మస్టర్‌లో 100 పని దినాలు వుండే విధంగా చూడాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయడానికి ఫీల్డ్ అసిస్టెంట్ నుండి మండల స్థాయి ఏపీఓ ల వరకు ఉద్యోగ కార్మికులు వేతాది మంది పని చేస్తున్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి.



# విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీలు

- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

బిజెపి టిఆర్ఎస్ పార్టీలు తెరచాటు రాజకీయ ఒప్పందాలు పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నాయని ఇట్టి అంశాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాల్సిన అవసరం ఉందని ఏఐసిసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విమర్శించారు. హాత్ సే హాత్ జోడో యాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మద్రి నర్సయ్యపల్లి, లక్నేపెల్లి, రామవరం గ్రామాల్లో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ అనేక ఇబ్బందులకు గురవుతున్నప్పటికి ఇట్టి అంశంపై ప్రజల దృష్టి మళ్లించాలనే ఉద్దేశంతో పేపర్ లీకేజీలతో రాజకీయ నాటకాలు ఆడుతున్నారన్నారు. టీఎస్పీఎస్సీ పేపర్లు లీక్ చేసి రాష్ట్రంలో రెండు లక్షల మంది జీవితాలతో చలగాటం ఆడటంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రముఖ పాత్ర పోషించిందని అదేవిధంగా నిన్నగాక మొన్న పదో తరగతి పేపర్ లీక్ చేసి ఒకరి నొకరు విమర్శలు చేసుకుంటూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. కేంద్రంలో బిజెపి మతోన్మాద విధానాలను అవలంభిస్తూ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తుంటే రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించే గొంతులను అనిచి వేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేవిధంగా ప్రవర్తిస్తున్నాడన్నారు. తెలంగాణ సెంటిమెంట్ పేరుతో అధికారం చేపట్టి రాష్ట్రాన్ని ఆర్థికంగా కృంగదీసి ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారన్నారు. ఒకప్పుడు కనీస సౌకర్యాలు తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్న కేసీఆర్ కుటుంబం నేడు దేశాన్ని శాసించే విధంగా ఎదిగిందంటే ఎన్ని లక్షల కోట్లు అక్రమ సంపాదించారో ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయలు దండుకుంటూ ఆయన కొడుకు మంత్రి కేటీఆర్‌ఎస్ రియల్ ఎస్టేట్ వ్యాపారులు బినామీ పేర్లతో కంపెనీలు స్థాపించి కోట్లు దండుకుంటున్నారన్నారు. కేసీఆర్ కూతురు కవిత వందల కోట్ల లిక్కర్ స్కామ్ చేసి ఈడి ముందు హాజరైందంటే ఆమె చేసిన అవినీతి ఎలా ఉందో తెలుస్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో థార్డ్ ఫ్రంట్ ఏర్పాటు చేసి తనకు నాయకత్వం అప్పగిస్తే 543 ఎంపిలకు పెట్టుబడి పెడుతానని చెప్పాడంటే ఆయన వద్ద ఎన్ని కోట్ల సంపాదన ఉందో చెప్పవచ్చన్నారు. రాభోయే రోజుల్లో అధికారాన్ని చేజిక్కించుకోవడానికే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దొంగ నాటకాలు ఆడుతున్నాయన్నారు. దేశ ప్రజలందరు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని రాహుల్‌గాంధీ ప్రధానిగా, రేవంత్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రాభోయే రోజుల్లో అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దొంతి కుమారుడు అభియుక్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బానోతు లక్ష్మణనాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తికిరణ్‌గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఐలోని అశోక్, జినుకల రాజు, కత్తి విక్రమ్, వెంకటేశ్వర్లు, సురేష్, నర్సింహరాములు, మర్ద సురేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



నర్సంపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

పట్టణంలోని 23వ వార్డుకు చెందిన రాజీవ్ నగర్ కాలనీ స్థిర నివాసితులు గన్నారపు వినోద్ కుమార్ (38) గత కొద్దికాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ పెరాలసిస్ మరియు నరాల బలహీనత వంటి వ్యాధులతో ఇబ్బంది పడుతూ సొంత ఇల్లు లేక నిరుపేద కుటుంబానికి చెంది భార్య ముగ్గురు పిల్లలు తల్లిదండ్రులు వృద్ధులు పెయింటింగ్ వృత్తినే జీవనాధారంగా చేసుకొని జీవిస్తూ ఆస్పత్రి మందుల ఖర్చులకు కూడా చాలా ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి కాలనీలో పూలే అంబేద్కర్ యువజన కమిటీ ఇట్టి విషయం మీద స్పందించి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన సూక్తి పే బ్యాక్ టు ది సొసైటీ అనే నినాదాన్ని ఆచరించి చూపించాలని ఉద్దేశంతో అనారోగ్యంతో బాధపడుతున్న తనకు కుటుంబానికి మేమున్నామని తెలియజెప్పి, అండగా ఉంటామని మనోధైర్యాన్ని కల్పిస్తూ ఉమ్మడి రామ్ నగర్ మిత్రులందరి సహకారంతో 31,000 రూపాయలు జమ చేయగా ఆర్థిక సహాయాన్ని స్థానిక 23వ వార్డు కౌన్సిలర్ బాణాల ఇందిరా రాంబాబు సమక్షంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం ద్వారా గన్నారపు వినోద్ కుమార్ కుటుంబ సభ్యులకు హాస్పిటల్ మందులకు గాను అందజేస్తూ ప్రభుత్వాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు పడిశాల స్వామి, కోశాధికారి అడుగుల శేఖర్, కమిటీ సభ్యులు, కుల పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, 16వ వార్డు వెల్పుగొండ పద్మరాజు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

మండలంలోని చెన్నారావుపేట, నెంబర్ వన్ కాలనీ జల్లి క్రీస్తు నగర్ సూర్యాతండా గురజాల గ్రామాల లోని చర్చిలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను జరుపుకున్నారు. ఏసుక్రీస్తు శిలువపై చివరిసారిగా మాట్లాడిన ఏడు మాటలు ఏడు గురు వ్యక్తులు ధ్యానించారు. భక్తుల నుద్దేశించి రేవ ఇ సహోదర ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అమ్మగారు ఇ స్వప్న, వరంగల్ గ్రూప్ సెక్రటరీ ఆకుల అశోక్ గౌడ్, పాస్టెట్ సెక్రటరీ గోపు శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్ బందారి భిక్షపతి, మిషన్ అండ్ ఇవాంజిలిజం సెక్రటరీ గట్ల రవీందర్, యూత్ సెక్రటరీ గట్ల హనోక్, ట్రెజరర్ శంకేశి రంజిత్, స్త్రీల మైత్రి సెక్రటరీ గాండ్ల మంజుల, ట్రెజరర్ ఆకుల సుభాషిణి, పెద్దలు ఎం సాంబయ్య, కన్నం భాస్కర్, కందిక సునీల్, పెంతల శ్రీనివాస్, నవీన్, జన్ను రవి, సింగారపు అశోక్, బద్రు జయరాం, నాగు, శ్రీను, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

తిమ్మరాయినిపహాడ్‌లో....

గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రీస్తు ప్రభువు యొక్క సిలువ శ్రమల ధ్యాన్యాన్ని చేస్తూ తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో భక్తులందరు పాల్గొని ప్రభువు సిలువ శ్రమల ధ్యాన్యాన్ని సాగిస్తూ సెలవు యాత్రలో పాల్గొని వారి యొక్క భక్తి విశ్వాసాన్ని చూపించారు. అశిలవనాథుని యొక్క అనుగ్రహాలు దండిగా గ్రామంపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, గుడి పెద్దలు కొండవీటి గుడి పెద్దలు కొండవీటి ప్రదీప్‌కుమార్, నర్సటి రాజు, పుట్టి భాస్కర్, పుట్టి శౌరి రాజు, జయరాజు, జోజి కన్నరాజు, బాలస్వామి, సర్పంచ్ కొండవీటి పావని, యూత్ సభ్యులు, మహిళలు, గ్రామ సిస్టర్స్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# కోట కాలువను పట్టించుకోని నీటిపారుదల శాఖ అధికారులు

## -తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామచంద్రారెడ్డి



గోవిందరావుపేట ప్రభాతవార్త: కోట కాలువను నీటి పారుదల శాఖ అధికారులు పట్టించుకోకుండా వదిలేసారని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సామ చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని పసర గ్రామ పొలిమేరలో ఉన్న కోట కాలువ దెబ్బతిన్న ప్రదేశాలను మండల తెలంగాణ రైతు సంఘం సభ్యుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సామచంద్రరెడ్డి మాట్లాడుతూ.. లక్నవరం చెరువు ప్రధాన కాలువలలో ఒకటైన కోట కాలువ కాకతీయ కాలంలో నిర్మించిన కాలవ అని అన్నారు. ఆనాడు ఇంత ఇంజనీరింగ్ టెక్నికల్ పరిజ్ఞానం లేకపోయినా ఎంతో నాణ్యతతో నీటి కాలువలను నిర్మించారని, ఇప్పటివరకు వాటితోనే ప్రభుత్వం నీటి విడుదల కొనసాగిస్తోందని అన్నారు. ప్రస్తుతం కాలువ కొన్ని ప్రాంతాలలో అక్కరకు రాకుండా నీరు పారడానికి లేకుండా శిథిలావస్థకు చేరిందని అన్నారు. కాకతీయులు నిర్మించిన చెరువుకు వాటి ప్రధాన కారులకు పడిన లీకేజీలను గండ్లను కూడా ప్రస్తుత ప్రభుత్వము నీటి పారుదల శాఖ అధికారులు పూడ్చలేక గాలికి వదిలేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఎప్పుడు కట్టిన డ్రాపులు ఇప్పుడు శిథిలావస్థకు చేరి పగిలిపోయి నీరు పారకుండా పరిస్థితులు నెలకొన్న అన్నారు. కోటక కాల్వ సంబంధించినటువంటి రాంపూర్ శివారు పారుగడిలో ఉన్న కాలువ డ్రాపు పురాతనములో కట్టినటు వంటిది ఇది శిథిలావస్తుకు చేరు కున్నది. మండల రైతు సంఘం బృందం పరిశీలనలో శిథిలాలకు చేరుకున్న కాలువి డ్రాప్‌కు ఆనాటి నుండి నేటి వరకు, నికరమైన మరమ్మతులు నోచుకోలేదు. తక్షణ మమే మరమ్మతులు చేయాలని అన్నారు. శివారు కాలవ డ్రాపు కింద పారుగడి 400 ఎకరాలకు పైచిలుకు ఉన్నవి. గత నాలుగు ఐదు సంవత్సరాల నుండి ఎకరాకు, రూ.500 వసూలు చేసి, తాత్కాలికమైన కాలువ పనులు చేసినప్పటికీ అరా కొర నీళ్లు వచ్చినా చివరి సాగులో ఉన్న పంట పొలాలు పెట్టుబడి మొత్తం పెట్టిన తర్వాత చివరి దశలో ఎండిపోయి రైతులు నష్టపోతున్నారు. ఇటువంటి పరిస్థితులను గతంలో ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోవడం జరిగింది. అయినా నేటికీ ప్రభుత్వం స్పందించడం లేదు. ఇప్పటికైనా ఇది పునరావతం కాకుండా వర్షాలు రాకముందే ఈ కాలువ తోటిని మరమ్మతులు చేయాలని రైతులు కోరుకుంటు న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు గొంది రాజేష్, మండల కమిటీ రైతు సంఘం అధ్యక్షులుగుండు రామస్వామి, మండల కమిటీ సభ్యులు క్యాతం సూర్యనారాయణ, కడారి నాగరాజు, సోమల్లారెడ్డి, మహేందర్ మారబోయిన, సారయ్య, మంగ, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా కార్డెన్ సెర్చ్

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త : ఏటూరునాగారం మండల కేంద్రంలో శుక్రవారం తెల్లవారు జాము నుండి సిఐ మండల రాజు ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు కార్డెన్ సెర్చ్ ఇంటింటి సోదాలు నిర్వహించారు. ఇంట్లో ఎంతమంది ఉంటున్నారన్నది ఆరా తీసి వారి పేర్లు పూర్తి వివరాలు సేకరించారు. ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరిస్తున్నారా అని ఆరా తీసారు. తెల్లవారుజామునే పోలీసులు పెద్ద ఎత్తున మొహరించి గ్రామాన్ని చుట్టుముట్టి ఇంటింటి సోదాలు నిర్వహించడంతో ఏం జరిగిందో అని తెలియని సందిగ్ధంలో గ్రామంలో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని, అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దని, ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడే వ్యక్తులకు ఆశ్రయం కల్పించిన వారికి సహకరించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి పగలంటూ తేడా లేకుండా తమ ప్రాణాలను పణంగా పెట్టి విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలకు ఏమైనా ఫిర్యాదు సంబంధించిన సమస్యలు



ఉన్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్‌కి వచ్చి విన్నవించాలని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీస్‌గా వ్యవహరిస్తూ ప్రజలకు సేవ చేయడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో రెండో ఎస్ఐ ఇంద్ర, సివిల్, సిఆర్పిఎఫ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

## -చలి వేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా ఎస్పీ గైష్ ఆలం, ఓఎస్డీ అశోక్‌కుమార్




ములుగు జిల్లా ప్రభాతవార్త: రోజురోజుకి ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికులకు, వాహనదారులకు, బాటసారులకు, ఇతర ప్రజల దాహార్తి తీర్చడానికై ములుగు సిఐ మేకల రంజిత్‌కుమార్, ఎస్ఐ పవన్‌కుమార్ ఆధ్వర్యంలో ములుగు బస్టాండ్ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రజలం దరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనునిత్యం విధినిర్వహణలో ఎంతో ఒత్తిడిలో ఉండే పోలీస్ శాఖ అధికారులు ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని చలివేంద్రం ఏర్పాటుకు ముందడుగు వేసినం దుకు ప్రయాణికులు, వాహన దారులు పోలీస్ శాఖను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై పవన్ కుమార్, పోలీస్ శాఖ సిబ్బంది, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## చేపల పెంపకం ఎంతో ఉపాధి

**-లింగాల గ్రామస్తులకు చేపల వేటపై శిక్షణ**

**-ఐటిడిఏ ద్వారా అభివృద్ధికి దోహదం**

**-పెసా కో.ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్**



తాడ్వాయి, ప్రభాతవార్త : మారుమూల గ్రామాలలోని ఆదివాసీలకు చేపల పెంపకం ద్వారానే జీవనోపాధి పొందవచ్చుని ఐటిడిఏ పెసా కమిటీ కో.ఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో ఊర చెరువులో చేపల పెంపకంపై మూడు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. లింగాల, బంధాల, కోటిలింగాల, గొల్లెపల్లి, అల్లిగూడెం గ్రామాల ఆదివాసీలకు చేపల సొసైటీలుగా ఏర్పాటు చేసి చేపల పెంపకంపై శిక్షణ ఇస్తున్నామన్నారు. ఆదివాసీలకు జీవనోపాధి పెంపొందించుటకు రాష్ట్ర ప్రభుత్వం మత్స్యశాఖ, ఐటిడిఏ నిధులను కేటాయించి చేప పిల్లలను ఇష్టంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. చెరువుల్లో పెంచిన చేపలను రెండు నెలల తరువాత పెద్ద పెరిగి పౌష్టికాహారంగా మారినంక వాటిని పట్టుకుని బయట మార్కెట్‌లో విక్రయిస్తే ఎంతో లబ్ధిపొందుతారని అన్నారు. మత్స్యసొసైటీల ద్వారా ఈ లబ్ది చేకూరుతుందని, అంతేకాకుండా ప్రతి సొసైటీకి రూ.3లక్షలను అభివృద్ధి నిధి కింద ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు. మత్స్యకారులకు చేపలు పట్టేందుకు వలలను కూడా ఉచితంగా కొని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి దామోదర్, ఫీల్డ్ అసిస్టెంట్ అశ్విని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేవైఎం ఆధ్వర్యంలో స్వచ్ భారత్

మంగపేట రూరల్ ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ బీజేవైఎం జాతీయ సేవ సామాజిక కార్యక్రమాలలో భాగంగా ములుగు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ములుగు జిల్లా బీజేవైఎం అధ్యక్షులు కొత్త సురేందర్ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ మంగపేట మండల యువ మోర్చా అధ్యక్షులు తోడేటి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రమణక్కపేట గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎస్సీ కాలనీలో ప్లాస్టిక్ చెత్తను శుభ్రం చేయడం జరిగింది. అలాగే శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చుట్టూ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ప్రశాంత్, పూస నవదీప్, చిట్యాల గాంధీ, చిట్యాల చంటి, దేపాక సంతోష్, యువ మోర్చా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత మావోయిస్టుల లేఖలపై విచారణ చేపట్టాం

**పోలీసులే లేఖలు వేయించారనడం అవాస్తవం**

**ప్రజలు మావోయిస్టులకు సహకరించవద్దు: ఏఎస్పీ**

ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 07,ప్రభాతవార్త: మండల కేంద్రంలో పలువురిని హెచ్చరిస్తూ ఇటీవల నిషేధిత సీపిఐ (ఎంఎల్) మావోయిస్టు రాష్ట్ర కమిటీ నాయకులు వెంకటేష్, యాక్షన్ టీమ్ కమాండర్ భద్రు పేరిట వెలిసిన లేఖలపై విచారణ చేపట్టామని శుక్రవారం ఏఎస్పీ సంకీత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం డివిజన్ కమిటీ కార్యదర్శి వెంకటేష్ పేరిట మరో లేఖ విడుదల కావడం జరిగిందని, ఈ లేఖలు పోలీసులే వేయించారనడం అవాస్తవమని ఏఎస్పీ ప్రకటనలో పేర్కొనడం జరిగింది. అ సాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న మావోయిస్టులకు ప్రజలెవ్వరు సహకరించవద్దని ఆయన సూచించారు.

# పిన్నవారి వీధికి చేరుకోన్న శ్రీగోవిందరాజస్వామి రథోత్సవం

### స్వాగతం పలికిన కార్పొరేటర్ గందె కల్పన నవీన్



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: శ్రీ గోవిందరాజస్వామి వారి పెద్ద రథోత్సవం నగరం పురవీధులలో భక్తులకు దర్శనమిస్తూ కన్నుల పండుగగా జరుగుతున్న స్వామివారి రథయాత్రలో భాగంగా రెండో రోజు పిన్నవారి వీధికి చేరుకోగా స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఘన స్వాగతం పలికి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న రథయాత్రకు నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో పాల్గొంటున్నటువంటి కళాకారుల బృందానికి మహిళలకు జాకెట్ ముక్కలు, పురుషులకు కండువాలతో సంత్కరించి, రథయాత్రలో వస్తున్న ముదిరాజ్ రథసారథులకు సాదరంగా స్వాగతిస్తూ అనాదిగా వస్తున్న సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుతున్న ముదిరాజ్ ముద్దుబిడ్డ చింతాకుల సునీల్ను మర్యాదపూర్వకంగా సతకరించారు. గత కొన్ని ఏండ్ల నుండి తమ వీధి గుండా వెళ్తున్న రథయాత్ర వల్ల స్థానిక ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉంటున్నారని గందె నవీన్కుమార్గుప్తా, విశ్వసిస్తూ ఆ భగవంతుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్కుమార్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క గిర్మాజీపేటలో గోవిందరాజు స్వామి పెద్ద రథోత్సవం పురవీధుల గుండా అంటే నిత్యం ప్రజలు నడిచే దారి గుండా రథయాత్ర చేయడం మా పూర్వీకుల నుండి మాకు మాత్రమే సాధ్యమని అది మాకు గోవిందరాజస్వామి ఇచ్చిన వరమని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీవరియోగుల శ్రీనివాసస్వామి, వరయోగుల లక్ష్మణస్వామి, ముదిరాజ్ పెద్దలు, ఇప్ప ఆదినారాయణ, పరశు శ్రీనివాస్, సంగినేని శ్రీనివాస్, సంగినేని గోవిందు, చింతాకుల రాధాకృష్ణ, నరహరి వంశీ, సాగర్, ఈశ్వర్, శివ, అరుణ్, చింటు, నారాయణ, ప్రభాకర్, ఈశ్వర్, నరసింహ, ధనుష్, సత్యం, కుమార్, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# జిల్లాకు జాతీయ స్థాయి పురస్కారం : కలెక్టర్ అనుదీప్



కొత్తగూడెం, ఏప్రిల్ 7 - ప్రభాతవార్త: జిల్లాలోని చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్ పంచాయతీకి జాతీయ స్థాయిలో హెల్తీ పంచాయతీ అవార్డు రావడం పట్ల కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. 9 అంశాల్లో అవార్డులు ఎంపిక ప్రక్రియ జరిగిందని, వాటిలో హెల్తీనత పంచాయతీ విభాగంలో గౌతంపూర్ పంచాయతీకి జాతీయ స్థాయిలో మొదటి స్థానం లభించినట్లు చెప్పారు. పంచాయతీలో చేపట్టిన పారిశుధ్య కార్యక్రమాలు, పచ్చదనం పెంపొందించేందుకు చేపట్టిన చర్యలు, మురుగునీరు నిర్వహణ తదితర అంశాలపై చేసిన కృషికి జాతీయ స్థాయిలో లభించిన గౌరవం అని ఆయన పేర్కొన్నారు. వృద్ధులు, వ్యాధులు నుంచి స్వచ్ఛత కోసం చేసిన కృషి ఫలితంగా నేడు మన జిల్లాకు జాతీయ అవార్డు లభించిందని అనానరు. అవార్డు సాధనకు కృషి చేసిన సర్పంచ్ సుజాత, సెక్రటరీ షర్మిలను, డీపీవో రమాకాంత్, డీఆర్డీవో మధుసూధన్ రాజు, జెడ్పీ సీఈవో విదానయలత, ఎంపీడీవో రమేష్, ఎంపీవో సత్యనారాయణ, డీఎంహెచ్వో శిరీషలను అభినందించారు.

# కోట్ల నిధులు ... ప్రగతి వెలుగులు ...!!

మండలంలో ఇంటింటా పేదల పరామర్శ
అధికారుల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి
పేదలకు పెద్దపీట వేయడమే లక్ష్యంగా పనులు
రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహేంద్రాచారిని పరామర్శ
ఉత్తమ ప్రెస్క్లబ్ ప్రెసిడెంట్ పురుషోత్తంకు సన్మానం
ప్రజాబలమే బీఆర్ఎస్కు కొండంత అండగా ఉంటుంది
జడ్పీవైస్ వైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి

తాడ్వాయి, ప్రభాతవార్త : మారుమూల గ్రామాల అభివృద్ధి చేసేందుకోసం కేసీఆర్ ప్రభుత్వం బడ్జెట్ను కేటాయించి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని దీంతో ప్రగతి వెలుగులు అందిస్తున్నామని జడ్పీవైస్ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. తాడ్వాయి మండలంలోని పలు గ్రామాలలో ఇంటింటా తిరిగి పేదలను కలుసుకుని పరామర్శించారు. అంతేకాకుండా అధికారుల ద్వారా గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పేదలకు పెద్ద పీట వేసే విధంగా లక్ష్యంగా పనులు చేస్తున్నామని ఆ విషయాన్ని అన్ని వర్గాల ప్రజలు గ్రహించాలన్నారు. రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడిన టీఆర్ఎస్ మాజీ గ్రామకమిటీ అధ్యక్షుడు కాటాపురం గ్రామస్థుడు పల్లెర్ల మహేంద్రాచారి ఇంటిని సందర్శించి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అధైర్య పడవద్దని ఎల్లవేళలా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. అంతేకాకుండా కార్యకర్తలు, నాయకులు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులను గ్రామాలలోకి తీసుకువెళ్ళి ప్రజలకు అవగాహన చేయించాలన్నారు.

### సీనియర్ నాయకురాలు రాజశ్రీతో నాగజ్యోతి మాటమంతి

కాటాపురం గ్రామస్తురాలు ముండాతి రాజశ్రీ పార్టీ సీనియర్ నాయకురాలు ఇంటికి వెళ్ళి మాట్లాడారు. పార్టీ కోసం పాటుపడిన సేవలను గుర్తుచేశారు. అంతేకాకుండా రాజశ్రీ ఆమె భర్త శ్రీనివాస్ ఎంతో త్యాగం చేశారని, అధిష్టానం నిర్ణయం మేరకు కట్టుబడి పనిచేశారని ఆమె అనుభవాలే తాను స్వీకరించి ప్రజాక్షేత్రంలోకి వెళ్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికలలో టిక్కెట్ వస్తే ఏ విధంగా ప్రజల సానుభూతి పొందాలనేది మాట్లాడారు. సర్పంచ్ నుండి జడ్పీటీసీ ఆ తరువాత జడ్పీవైస్ చైర్ పర్సన్ స్థాయి వరకు పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీనియర్ల అనుభవాలను మండల పార్టీ అధ్యక్షుడు మండల కమిటీతో పాటు సీనియర్ నాయకుల అనుభవాలను స్వీకరించి అందరితో కలిసి పనిచేస్తానని అభిప్రాయపడ్డారు. అన్ని గ్రామాల ప్రజలను, అన్ని వర్గాల ప్రజలను కలుసుకుని తన సేవలను విస్తృతం చేస్తామని తెలిపారు.

### ఉత్తమ ప్రెస్క్లబ్ ప్రెసిడెంట్ పురుషోత్తంకు సన్మానం

తాడ్వాయి మండల ఉత్తమ ప్రెస్క్లబ్ ప్రెసిడెంట్గా సేవలందిస్తున్న పురుషోత్తంను జడ్పీవైస్ చైర్ పర్సన్, పలువురు సీనియర్ నాయకులు శుక్రవారం శాలువాతో సన్మానించారు. ఎన్నో ఏండ్లుగా పాత్రికేయ రంగంలో పనిచేస్తూ ఉన్నత చదువులు చదివి మేధావిగా ఎదిగి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఉత్తమ ప్రెస్క్లబ్ ప్రెసిడెంట్గా తాము సన్మానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

తోటి పాత్రికేయులు కూడా సేవలందిస్తూ ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దండుగల మల్లయ్య, మండల కో.ఆప్షన్ మెంబర్ ధిలావర్ఖాన్, తాడ్వాయి ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చల్లా రజనీకర్రెడ్డి, సీనియర్ నాయకులు ఆలేటి మైపాల్రెడ్డి, అధికార ప్రతినిధి ఆలేటి జైపాల్రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బందారు చంద్రయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు రంగు సత్యం, సీనియర్ నాయకులు సయ్యద్హుస్సేన్( వహీద్), సీనియర్ నాయకులు దేశోజు కోటయ్య, అప్పాజీ రతన్, మేడిశెట్టి మల్లయ్య, గంధు భిక్షపతి, బందెల తిరుపతి, కొంకతి సత్యం తదితరులు పాల్గొన్నారు.





# 'ఏకలవ్య' స్థలం హద్దుల ఏర్పాటు

### పోలీసు బందోబస్తు మధ్య పెన్సింగ్





గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త

ఏకలవ్య ఆదర్శగురుకుల విద్యాలయ భవన సముదాయ నిర్మాణం కొరకు కేటాయించిన స్థలానికి శుక్రవారం రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేసారు. ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూమిగా అధికారులు దీనిని గుర్తించి గతంలోనే ఏకలవ్య గురుకులం భవన సముదాయం కొరకు కేటాయించగా స్థలాన్ని సంభందిత అధికారులకు అప్పగించడంలో జాప్యం జరిగింది. ఈలోగా ఆక్రమణలో ఉన్న రైతులు తమ ఆధీనంలో ఉన్న భూములు లాక్కోవద్దంటూ తరచు అడ్డుతగులుతున్న క్రమంలో శుక్రవారం పోలీసుల బందోబస్తు మధ్య స్థలం చుట్టూ ట్రెంచ్ కొట్టించి పెన్సింగ్ ఏర్పాటు చేసారు. ఏకలవ్య గురుకులం కొరకు కేటాయించిన స్థలంలో ప్రస్తుతం 8 ఎకరాలకు శుక్రవారం పెన్సింగ్ ఏర్పాటు చేయించి అధికారులకు అప్పగించినట్లు తహసిల్దార్ అశోక్కుమార్ తెలిపారు. మరికొంత ప్రభుత్వ స్థలం కూడా ఆక్రమణలో ఉందని, కోర్టు క్లియరెన్స్ తర్వాత ముందుగా కేటాయించిన విధంగా ఆ స్థలాన్ని ఎక్సైజ్, విద్యుత్శాఖల వారికి అప్పగించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా శు క్రవారం ఉదయం పోలీసులతో కలిసి స్థలం వద్దకు చేరుకున్న అధికారులు ట్రెంచ్ పనిని యుద్ధప్రాతిపదికన ప్రారంభించగా కొంతమంది రైతులు అధికారులతో మాట్లేడేందుకు విఫలయత్నం చేసారు. అప్పటికే పోలీసులను స్థలం చుట్టూ మోహరించి ఎవరినీ లోనికి రాకుండా అడ్డుకున్నారు. ఎస్ఐ రాణాప్రతాప్ ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయగా డిటి నాగరాజు, ఆర్ఐ మల్లయ్య, గురుకులం అధికారులు పెన్సింగ్ పనులను పర్యవేక్షించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న తూర్పు ఎమ్మెల్యే



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నగరంలోని పలుచోట్ల తెలంగాణ ప్రభుత్వం సీఎం కేసిఆర్ ఆదేశానుసారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 26వ డివిజన్లో తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో చార్బౌలిలోని నోబుల్ ఫంక్షన్ హాల్లో ఇఫ్తార్ విందులో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ స్థానిక కార్పొరేటర్ బాలిన సురేష్తో కలిసి ముస్లిం మత పెద్దలతో విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐడి మల్లేష్యాదవ్, ట్రాఫిక్ సీఐజీ బాబులాల్, మహ్మద్ ఆలీమహ్మద్, కాజాపాషా, ముఖ్య నాయకులు, మైనారిటీ నాయకులు, బిఆర్ఎస్ నాయకులు ఎలకంటి సతీష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్యార్థుల జీవితాలు.. పాతసీసాల విక్రయాలు కావు

### పదో తరగతి పరీక్షలు విధ్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు
### లీకేజీల బండారం దారి మళ్లించడానికే అక్రమ అరెస్టులు
### బండి సంజయ్‌కి బెయిల్ బిఆర్ఎస్‌పై బిజెపి ధర్మం గెలుపు
### వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 7: టిఎస్‌పిఎస్సీ నుండి పదో తరగతి పరీక్షల లీకేజీల వరకు కేంద్రం ప్రభుత్వం హస్తం ఉందని తెలంగాణ రాష్ట్ర పంచాయితి రాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్ చేయడం హాస్యాస్పదం అని వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. పదో తరగతి పరీక్షా పత్రం లీకేజీలో అక్రమంగా అరెస్ట్ చేసినా న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంతో విడుదల ఆయిన అనంతరం బండి సంజయ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్బంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ పతో తరగతి పరీక్షలు అంటే గ్రామాల్లో పాత సీసాల పంచాయితీ కాదని రాష్ట్ర ప్రభుత్వం పరిధిలోని పంచాయితీ అని హెద్దేవ చశారు. పదో తరగతి పరీక్షల లీకేజీలపై చులకనగా మాట్లాడి విధ్యార్థుల మనోభావాలను దెబ్బ తీయకూడదని హితువు పలికారు. పదో తరగతి పరీక్షల లీకేజీలపై బండి సంజయ్‌కి గౌరవ న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసిందంటేనే బిఆర్ఎస్‌పై బిజెపి ధర్మం గెలిచినట్టని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బండి సంజయ్‌ని అక్రమ అరెస్టులు చేసి జైలుకు పంపడం కొత్తేమి కాదని ప్రజాపోరాటంలో బండి సంజయ్‌తో పాటు బిజెపి శ్రేణులు భయపడరని అన్నారు. బండి సంజయ్ వెనుక న్యాయం ధర్మం రాష్ట్ర యువత, కాషాయ దళం ఉందని ఎన్ని అడ్డదారుల్లో వచ్చినా ఎదురుకోడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, పుప్పాల శ్రీనివాస్, కుసుయ శ్రీనివాస్,ఒంటెల ప్రసాద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని లీకేజీల పన్నాగం బిజెపి కుట్ర

### బండి ఫోన్లో ఢిల్లీ లీకేజీల రహాస్యం ఉంది
### ఎమ్మెల్యే సతీష్ బాబు, జడ్పి చైర్మన్ సుధీర్ కుమార్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త ఎప్రిల్ 7:**
తెలంగాణలోని లీకేజీల పన్నాగంతో బిజెపి కుట్ర చేస్తుందని ఎమ్మెల్యే సతీష్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఆత్మీయ సమావేశం మండల పార్టీ అధ్యక్షులు మార్పాటి మహెందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిలుగా ఎమ్మెల్యే సతీష్, జడ్పి చైర్మన్ సుధీర్‌లు హజరయ్యారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ దేశ స్థాయిలో శక్తివంతంగా ఎదుగుతందనే ఉద్దేశంతో బిజెపి కేంద్రం స్థాయిలో కుట్రలు పన్నుతుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లోని ప్రజలు బిఆర్ఎస్ సంక్షేమ పథకాలకు ఆకర్శితులు అవుతున్నారని అందుకే బిజెపి ఓర్వలేక బురద జల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు కాంగ్రెస్ బిజెపి ఎన్నికుట్రలు చేసినా హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలకు ప్రాజెక్ట్ పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు నీళ్ల అందించిన ఘనత కెసిఆర్ కు దక్కుతుందని అన్నారు. గ్రామాల్లోని ప్రతి కార్యకర్త రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేడాలని అన్నారు. బండి సంజయ్ ఫోన్లో ఢిల్లీ రహాస్యం ఉందనే ఫోను పోలీసులకు ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ముల్కనూర్ గ్రామ అధ్యక్షులు శనిగరం సదానందం, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షులుల మండల సురేందర్, జిల్లా కోఆప్షన్ సభ్యుల అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి, ముల్కనూర్ ఎంపిటిసిలు అప్పని పద్మ, బొల్లంపల్లి రమేశ్, సీనియర్ నాయకులు నవాబు పాషా, మండల యూత్ ప్రదాన కార్యదర్శి గుడికందుల రాజు, మాజి ఎంపిపి సంఘ సంపత్, వివిద గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# పీపుల్స్ ఆఫ్ ఇండియా డెమొక్రటిక్ పార్టీ కరపత్రం విడుదల



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 7:**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రలో పీపుల్స్ పార్టీ ఆఫ్ ఇండియా డెమొక్రటిక్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా యాత్ర కరపత్రం ఆవిష్కరించారు. ఈ సంధర్బంగా రాష్ట్ర నాయకులు సత్య నారాయణ మాట్లాడుతూ అణగారిన వర్గులకు తోపాటు ఆన్ని ఉలాలతో కలిసిపోయే పార్టీ అనుసంధానంగా ఉంటదని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పోతులూరి సత్యనారాయణ తో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల మల్లేష్, గడ్డం రఘు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, రాష్ర ఆర్గనైజర్ సెక్రెటరీ సందేల వెంకన్న, చల్లూరి రాజు కత్తెరమల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ బంధువుల బలగం నిరూపించారు

### వీర హనుమాన్ శోభయాత్ర విజయవంతం
### హిందూ బంధువుల బలగం నిరూపించారు
### విశ్వహిందూ పరిషత్ బాధ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు
### వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు



**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 7:**
గ్రేటర్ వరంగల్ మహానగరంలో శ్రీ హనుమాన్ జయంతి సంధర్బంగా నగరంలోని రంగసాయిపేట నుండి హన్మకొండ శ్రీ పద్మాక్షి గుట్ట వరకు నిర్వహించిన వీర హనుమాన్ శోభాయాత్ర విజయంతం అయ్యిందని బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వ హిందూ పరిషత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ ర్యాలీ విజయవంతం చేశారని అన్నారు. ఈ సంధర్బంగా వీర హనుమాన్ శోభాయాత్రలో హనుమాన్ భక్తులు, యువకులు, నగర ప్రజలు వేలాదగా పాల్గొనడం శుభప్రదం అన్నారు. హిందూ భందువులు ఏకతాటిపైకి రావడానికి ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వ హిందూ పరిషత్ భజరంగ్‌దళ్ వారు నిర్వహించిన బైక్ శోభాయాత్ర సరైన వేధిక అన్నారు.

**అధికార పార్టీ ఆటంకం:**
నగరంలో నిర్వహించిన వీర హనుమాన్ శోభాయాత్రలో హిందూగాళ్లు బొందుగాళ్లు అని హేళన చేసిన అధికార పార్టీ నేతలు సేవలు చేయడం విడ్డూరంగా ఉందని హేళన చేశారు. మైనారిటీలో పుట్టాలని ఉందన్న అదికార పార్టీ ఎమ్మెల్యే సైతం తన అనుచరులకు అనుమతులు ఇప్పించి సేవల పేరుతో అల్లర్లు సృష్టించాలని చూసినా ఆయన పప్పులు ఉడకలేదని అన్నారు. అయినా హనుమాన్ దీవెనలతో హిందూ బందువుల బలగం సహాకారంతో శోభాయాత్ర విజయవంతం అయ్యిందని ఇది హిందువుల సమిష్టి కృషి విజయం అన్నారు. ఏది ఏమైనా ఉమ్మడి వరంగల్ జిల్లా విశ్వ హిందూ పరిషత్ భజరంగ్‌దళ్ వారు నిర్వహించిన బైక్ శోభాయాత్రకు అధికార పార్టీ ప్రత్యర్థులకు పార్టీలకు అతీతంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# సిల్వ మార్గములో గుడ్ ఫ్రైడే వేడుకలు



**ఎల్కతుర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 7:**
మండల కేంద్రంలో విచారణ గురువు మాచర్ల నవీన్ కుమార్ అధ్వర్యంలో వివిధ గ్రామల క్రైస్తవ విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని వివిధ వేషదారణాలతో ఏరోదిరాజు భటులు క్రీస్తును సిల్వ విధానాన్ని గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి చర్చి వరకు సిల్వ మార్గములో ముల్ల కిరీటాన్ని నెత్తికి పెట్టుకుని క్రీస్తు జీవిత ఘాతను కళ్ళకు అద్దినట్టుగా చూపిస్తూ ప్రజలను ఏసు క్రీస్తు విశ్వాసాలకు మైమరిపించే విధంగా నటనతో చిత్రీక రించారు. చేసిన తప్పులను ఏసుక్రీస్తు సిల్వ మార్గాన్ని అనుసరించడం బాధాకరమని విశ్వాసులు చర్చిలో ప్రత్యేక పూజలు ప్రార్ధనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే రోజున సిల్వ వేసిన రోజున క్రైస్తవ విశ్వాసులు భాదలో దు:ఖంతో ఉండగా ఈస్టర్ రోజున అనగా మూడవ రోజు ఆదివారం పునర్జర్మ ఎత్తి పుడుతాడు కావున క్రైస్తవులు ఆదివారం రోజున సంతోషంగా చర్చిలో ప్రార్థనలు చేసుకుంటారు. ఈ కార్యక్రమములో పాటశాల ప్రిన్సిపాల్ సిస్టర్ లిస్సెల్ సిస్టర్ వినిత, సిస్టర్ దివ్య, సిస్టర్ మరియ, సిస్టర్ అన్సిలినే, రాజమౌళి, కృష్ణం రాజు, జాన్, రవి, క్రైస్తవ విశ్వాసులు సాతురి కిష్టయ్య థామస్, విద్యార్థిని విద్యార్థులు వేషధారణతో ఆకర్షణంగా నిలిచారు.

# నర్సింగ్ అసోసియేషన్ సేవలు అభినందనీయం

### ఎంజిఎం సూపరిండెంట్ డా.వి చంద్రశేఖర్
### టిఎన్‌జివోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్



**వరంగల్ ప్రభాతవార్త ఏప్రిల్ 7:**
తెలంగాణ నర్సింగ్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గం ఎంజిఎం సూపరిండెంట్ డా.వి చంద్రశేఖర్ ను టిఎన్‌జివోస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ అధ్యక్షతన మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. ఈ సంధర్బంగా వారు నూతన కమిటిని అబినందిస్తూ ఉధ్యోగ హక్కులతో పాటు భాధ్యతలు కూడా నిర్వహించాలని సూచించారు. నర్సింగ్ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంగా ఉండి వారి హక్కులను సాధించుకోవాలని వృత్తిలో సంయమనం పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గాజ వేణగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, ఉఫాధ్యక్షులు మురలీధర్ రెడ్డి, గద్దల రాజు, యాకమ్మ సకన్య, రవికుమార్, రవిందర్, నర్సింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ప్రమీలవతి, కార్యదర్శి తిరువల దేవి, కోశాదికారి జయసుధ, సుభద్ర, సధామణి, శ్రీజ్యోతి, వంశీధర్ బాబు, నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ అధ్యక్షులుగా చక్రపాణి

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**వేలేరు ప్రభాతవార్త ఏప్రిల్ 7:**
మండల కేంద్రం వేలేరు గ్రామానికి చెందిన మోకినపల్లి చక్రపాణిని బి.ఎస్.పి పార్టీ స్టేషన్ ఘన్‌పూర్ నిమోజకవర్గ అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర బీఎస్పీ చీఫ్ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ తన మీద నమ్మకంతో నిమోజకవర్గ అధ్యక్షులుగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి వెంకటస్వామికి ఉద్యమాబి వందనాలు తెలుపుతున్నానని, బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పార్టీ బలోపేతానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా చూస్తానని అన్నారు.

జనగామ వార్త

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి

**-వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి**



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని తాటికొండ గ్రామాన్ని వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి చొరవతో విద్యుత్‌శాఖ సీఈ అశోక్‌కుమార్, డి.హుస్సేన్‌నాయక్ శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి వారికి పూలబొకే అందచేసి స్వాగతం పలికారు. ఈసందర్భంగా సబ్‌స్టేషన్ మరమ్మతులు, కొన్ని సదుపాయాలు, గ్రామంలో విదునయత్ సమస్యలను వైస్ ఎంపీపీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అగ్రికల్చర్, డొమెస్టిక్ సపరేట్ చేయాలని, ఇళ్లకు దగ్గర ఉన్న పోల్స్ మార్చాలని కోరారు. అదేవిధంగా విరిగిపోయిన పోల్స్‌ను ఇనుప పోల్స్‌ను మార్చాలని ఇళ్లపైనుంచి ఎలక్ట్రికల్ లైన్లుమార్చాలని, వాటర్ పంపింగ్ గురించి 24గంటలు కరెంటు ఇవ్వాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అందుకు అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంజరిగిందని వైస్ ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మారపాక రాములు, వార్డుసభ్యులు ఉమ్మగోని రమ, బర్మా రాజయ్య, గ్రామపెద్దలు బేతి రామచంద్రారెడ్డి, మారపాక సంపత్, సబ్ ఇంజనీర్ వరుణ్, లైన్‌మెన్ సురేందర్, కట్టరన యార రాజేందర్ గ్రామ కారోబార్ ఎండి.సలీమ్, బిల్ కలెక్టర్ పోకల

# సిలువ మోసిన ఎమ్మెల్యే రాజయ్య



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** గుడ్ ఫ్రైడే పర్వదినం సందర్భంగా నిర్వహించిన పరిశుద్ధ సిలువ యాత్రలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రం లోని పునీత్ నిర్మల మాత దేవాలయం విచారణ గురువు థామస్ కిరణ్, క్యాథలిక్ సంఘస్తుల ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని స్వయంగా సిలువ మోసి ప్రత్యేక ప్రార్థనలుచేశారు. సిలువ యాత్రలో భాగంగా 14స్థలాలు నిర్వహించడం జరిగింది. అంతేకాకుండా ఏసుప్రభువు పొందిన సిలువ శ్రమలు ప్రదర్శన రూపకంగా చూపించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ నీతిమార్గంలో నడవాలని చెప్పి శాంతిసందేశం వంటి బోధనలు చేయడం వలన ప్రజలు ఏసుప్రభు మార్గంలో నడవడం చూసిన రోమన్ చక్రవర్తులు, మత పెద్దలు ఓర్చుకోలేక యేసుక్రీస్తుపై ఆరోపణలు మోసి ఆయనను దూషించి సిలువపై మరణశిక్ష విధించారని తెలిపారు. మానవాళిని వారి పాపాల నుంచిక్రీస్తు విముక్తిచేసిన రోజు కాబట్టి ఈరోజు విమోజన దినంగా గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి ఫాతిమా మేరి, సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీ సింగపురం దయాకర్, మారపల్లి ప్రసాద్, చింత శ్రీనివాస్, మాతంగి దేవయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్, బీజేపీ నాయకుల చేరిక



**దేవరుప్పుల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** బీఆర్ఎస్ పార్టీలోకి వలసల పరంపర కొనసాగుతూనే ఉంది. శుక్రవారం బంజారాహిల్స్‌లోని మంత్రుల క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో దేవరుప్పుల మండలంలోని ధర్మగడ్డ తండా గ్రామానికిచెందిన బీజేపీ పార్టీ జిల్లా మోర్చ కిసాన్‌సెల్ మాజీ ప్రధాన కార్యదర్శి నల్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు భూక్య వెంకటేశ్వర్లు బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలన, రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ మండలపార్టీ అధ్యక్షులు బస్వ మల్లేశం, ధర్మగడ్డ తండా సర్పంచ్ గుగులోతు సునీత ఆంజనేయులు, గ్రామ అధ్యక్షులు భూక్య జనార్ధన్, నాయకులు నల్ల యాదగిరి, మూడ సైదులు, మూఢ మహేందర్ పాల్గొన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



**జఫర్‌గడ్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామంలో ఎమ్మెల్యే రాజయ్య ఆధ్వర్యంలో నిర్వహించే జఫర్‌గడ్ 2క్లస్టర్ ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జరి రాజు, మండలపార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్‌రెడ్డి కోరారు. ఈసందర్భంగా వారు సమావేశ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ సుమారు 5వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని, ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కనకయ్య సర్పంచ్ తాటికాయల అశోక్, పొన్నాల జ్యోతి నాగరాజు, నియోజకవర్గ కోఆర్డినేటర్లు పెండ్లి స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెంతల రాజ్‌కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు యాకయ్య, కూనూరు వర్కింగ్ ప్రెసిడెంట్ సంపత్, రమేష్, గాదెపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్‌రెడ్డిని సత్కరించిన మంత్రి



**లింగాలఘణపురం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** లింగాలఘణపురం మండలం నెల్లుట్లగ్రామానికి ఉత్తమ అవార్డు వచ్చిన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును గ్రామసర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్‌రెడ్డి కలిసారు. ఈసందర్భంగా మంత్రి దయాకర్‌రావు వారిని శాలువాతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, కోఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆర్థికాభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయం

**- రాష్ట్ర చైర్మన్ బండ శ్రీనివాస్**



**రఘునాథపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** దళితుల ఆర్థికాభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమని ఎస్సీ కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్ బండ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామంలో దళిత బంధు ద్వారా లబ్ధిపొందిన వారిని స్వయంగా కలిసి యూనిట్(డైరీ) యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదని కేవలం తెలంగాణ సీఎం కేసీఆర్ దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధియే పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధికి కృషిచేస్తున్నారన్నారు. లబ్ధిదారులు దళితబంధు యూనిట్లు ఎంచుకునే ముందు లాభసాటి యూనిట్లు ఎంచుకుని వాటియొక్క ప్రాముఖ్యత గురించి వివరాలు పూర్తిగా అర్థం చేసుకుని వ్యాపారంలో అడుగుపెట్టాలని, ప్రస్తుతం మార్కెట్‌లో పాడి పరిశ్రమ, డైరీ పరిశ్రమ విస్తృతంగా అవసరం ఉన్నందున ఆ పరిశ్రమ వైపు అందరు మొగ్గుచూపాలని అందుకు కార్పోరేషన్ ప్రభుత్వం ఎప్పుడు సిద్దంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా దళితబంధు పథకం ద్వారా లబ్ధిపొంది విజయవంతంగా వ్యాపారం కొనసాగిస్తున్న మధుసూదన్‌ను చైర్మన్ శ్రీనివాస్ సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డాక్టర్‌వెంకన్న, సాంఘిక సంక్షేమ అధికారి కొర్నెలియస్, సూపరింటెండెంట్ ఆంజనేయ ప్రసాద్, లబ్ధిదారులు మధుసూదన్, నర్సయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# పాలకుర్తి వార్త

## దళితరత్న అవార్డు గ్రహీతకు ఘనంగా సన్మానం



**రఘునాథపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన ఎడ్లభాస్కర్ దళితులకు వివిధ రకాల సేవలు అందిస్తున్న సందర్భంగా బాబుజగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఎడ్ల భాస్కర్‌కు దళితరత్న అవార్డు ప్రధానం చేశారు. ఈసందర్భంగా వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, పెద్దగోని యాదగిరి, సుధాకర్, రాగుల అశోక్,పెద్దగోని రాజు, ఎడ్ల అశోక్, సింగపురం అఖిల్, కొయ్యడ వంశీ, అరవింద్, సంకె ప్రవీణ్, సింగపురం నవీన్, సింగపురం సుమంత్ పాల్గొన్నారు.

## పరిశుద్ధ సిల్వ మార్గంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**చిల్పూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలోని పునీత్‌అల్‌ఫోన్స్ చర్చి క్యాథలిక్ సంఘస్తుల ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే పర్వదినం సందర్భంగా నిర్వహించిన పరిశుద్ధ సిలువ యాత్రలో నిర్మల మాత దేవాలయం విచారణ గురువు థామస్ కిరణ్, క్యాథలిక్ సంఘస్తుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. పరిశుద్ధ సిలువ మార్గంలో ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై స్వయంగా సిలువమోసి ప్రత్యేక ప్రార్థనలుచేశారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొంగర రవి, పోలపల్లి రంజిత్‌రెడ్డి, బాలరాజు, మంతెనరాజు,పోషయ్య, చింతల శ్రీను, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌నుకలిసిన ఎంపీపీ మేకల



**రఘునాథపల్లి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

తెలంగాణ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ శుక్రవారం రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామంలో పర్యటించిన సందర్భంగా స్థానిక ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా సన్మానం చేశారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడే శ్రీనివాస్ స్ఫూర్తి అభినందనీయం అన్నారు. దళితులు ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని, ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలను, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్‌నాయకులు మేకల నరేందర్,గ్రామ ఉపసర్పంచ్ మేకల మురళి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన గ్రామ అధ్యక్షుడు



**ఎండపల్లి,ప్రభాతవార్త :**

ఎండపల్లి మండలం అంబారిపేట గ్రామ శాఖ అధ్యక్షులు తాటికొండ శ్రీపాదరావు రోడ్డు ప్రమాదంలో గాయపడి కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్.

## హోలిషాలోమ్ చర్చిలోదైవరాధన



**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి పట్టణంలోని హోలిషాలోమ్ చర్చిలో దైవరాదన నిర్వహించారు. ఈ మేరకు గుడ్‌ఫ్రైడే సందర్భంగా వందలాది మంది భక్తులు హాజరుకాగా బిషప్ డా. గుండేటి శాంతికుమార్ వారిని ఉద్దేశించి దైవరాదన చేశారు. ఏసుక్రీస్తు ప్రభువు సిలువ సందేశాన్ని భక్తులకు అందించారు. క్షమ హృదయం, తోటి వారినిప్రేమించే మనసు ఉండాలని ఉద్బోదించారు. అలాఅయితేనే జీవితంలో శాంతి సమాదానం కలుగుతుందని భక్తులకు ఉపదేశించారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్, జిల్లా ఇన్‌చార్జి ఎర్రోళ్ల శ్రీనివాస్, జడ్పి చైర్మన్ పుట్ట మధులు లబ్ధిదారులకు అందజేశారు. మండలంలోని రొంపికుంటకు చెందిన గుండేటి రాజేష్‌కు 2.50లక్షల రూపాయల, ఎండి.అములుల్లా ఖాన్‌కు 15,500 రూపాయల, పాలకుర్తి మండలం కన్నాలకు చెందిన టి.హారికకు 18వేల రూపాయల, ఎస్.సాయికుమార్‌కు 12వేల రూపాయల విలువ గల సిఎం ఆర్‌ఎఫ్ చెక్కులను వారు అందజేశారు.

## మున్నూరుకాపు సంఘం డైరెక్టర్‌గా శ్రీమన్నారాయణ



**చందుర్తి, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వర మున్నూరుకాపు సత్రం డైరెక్టర్‌గా చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రం శ్రీమన్నారాయణ ఎన్నికయ్యారు. శుక్రవారం సంఘంలో జరిగిన ఎన్నికల్లో డైరెక్టర్‌గా శ్రీమన్నారాయణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీమన్నారాయణ మాట్లాడుతూ చందుర్తి మండలంలో మున్నూరుకాపు సంఘం సభ్యుల అభ్యున్నతికి తనవంతుగా కృషిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల మున్నూరుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీటీరోడ్డుకు నిధుల మంజూరుపట్ల తండాప్రజల హర్షం



**చిల్పూర్, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

చిల్పూర్ మండలం ఫతేపూర్ నుంచి కచేరి తండా సేవ్యతండానుంచి అబ్దుల్‌నాగారం వరకు బీటీరోడ్డు వరకు 4.66లక్షల నిధుల ద్వారా గార్లగడ్డతండా, దుర్గమ్మ గుడినుంచి దేవల తండా వరకు బీటీరోడ్డుకు రూ.1.60లక్షలు మంజూరు చేసినందుకు గాను ఆయాతండాల ప్రజలు హర్షం వ్యక్తంచేస్తూ ఎమ్మెల్యే రాజయ్య చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈకార్యక్రమంలో గార్లగడ్డ సర్పంచ్‌తులసీ, ఎస్టీసెల్ అధ్యక్షులు మాలోతు నవీన్‌నాయక్, సోషల్‌మీడియా కార్యదర్శి గుగులోతు నాగేందర్, ఎస్టీసెల్‌చిల్పూర్‌యూత్ అధ్యక్షులు భూక్య విజయ్, గార్లగడ్డ యూత్‌విజయ్, ఫతేపూర్ ఉమ్లా, వెంకటేశ్, చందర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడి కుటుంబానికి చేయూత

**పాలకుర్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**



మండలకేంద్రానికి చెందిన దివ్యాంగుడు చిట్యాల వెంకన్న కుటుంబం ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న తరుణంలో గ్రామానికిచెందిన కీ.శే.ముచ్చింతల రజని జయంతి సందర్భంగా ఆమె భర్త కిరణ్‌కుమార్‌సహకారంతో బియ్యం, నిత్యావసర సరుకులను శుక్రవారం వెంకన్న కుటుంబానికి అందచేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు యతిపతి శ్రీకాంత్, జీడి హరీష్, సభ్యులు గాదెపాక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల కవులకు ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవ ఆహ్వానం



**దేవరుప్పుల, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన కవి, కళాకారులు అంకాల సోమయ్య, జోగు సుదర్శన్, జోగు సుధాకర్, చింత ప్రసాద్‌లకు ఈనెల9, 10తేదీలలో తిరుపతిలోని మహతి ఆడిటోరియం నందు 48గంటలపాటు నిర్విరామంగా నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలని వారికి ఆహ్వానం పంపడం జరిగిందనితెలిపారు. తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాల ఆహ్వానం పంపిన శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తి మండప్రతాప్, కన్వీనర్ రమావతి, గుత్తా హరి సర్వోత్తమ నాయుడులకు వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

### -భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



యేసుక్రీస్తు మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అని మానవాళి పట్ల ప్రేమ, కరుణ, శత్రువుల పట్ల క్షమాభిక్ష ఆశామంతటి సహనం, అవధులు లేని త్యాగం, జీసస్ క్రైస్ట్ యొక్క చిహ్నాలు అని భద్రాచలం శాసనసభ్యుడు పొదెం వీరయ్య అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా దుమ్ముగూడెం మండల పరిధిలోని పలు చర్చిల్లో జరుగుతున్న ప్రార్ధనల్లో పాల్గొని గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, పిలకా వెంకట రమణారెడ్డి, దర్శి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త:



దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్స పురం గ్రామం వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. దుమ్ముగూడెం మండలం మంగువాయి బాడువ గ్రామానికి చెందిన పరిసిక జంపన్న అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళ్తు ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను ఢీ కొట్టడంతో కింద పడిపోయాడు. దీంతో అతని కాళు విరిగింది. శేతగ్రాతుడిని 108 ద్వారా భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బండి సంజయ్‌కు బెయిల్ పట్ల బిజేపీ నేతల హర్షం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ భద్రాచలం శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక యుబి రోడ్ సెంటర్ నందు రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కి బెయిల్ వచ్చిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ని కుతంత్రాలు పన్నిన ధర్మమే గెలిచిందని, టీఎస్పీఎస్సీ పేపర్ లీక్‌ను పక్కదారి పట్టించేందుకు బండి సంజయ్ మీద టెన్త్ పేపర్లు లీక్ పేరిట అక్రమ అరెస్టు చేసిన చివరికి న్యాయస్థానంలో ధర్మమే గెలిచిందని, టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ చేసి విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే పరీక్ష రాసిన ప్రతి విద్యార్థికి నష్టపరిహారం కింద ఒక్కొక్కరికి లక్ష చొప్పున ఇచ్చి విద్యార్థులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల వెంకటరెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ బోడ సత్యనారాయణ, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకూరి సతీష్, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ట్రిబుల్ ఎక్స్ చక్రవర్తి, ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాసరావు, సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పీసీ కేశవ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దేవరపల్లి వెంకటేశ్వర్లు, చారి తదితరులు పాల్గొన్నారు.



## సమాజ సేవలో జవ్వాది కుటుంబం

చర్ల ప్రభాతవార్త:



పేద విద్యార్థులకు, నిరుపేదలకు సేవ చేయడంలో జవ్వాది కుటుంబం ముందు వరసలో ఉంటుందని కొమరం భీం విద్యార్థి నిలయం బాధ్యులు శోభన్ అన్నారు. శుక్రవారం వనవాసి కళ్యాణ పరిషత్ కొమరం భీమ్ విద్యాలయంలో విద్యార్థులకు సీనియర్ జర్నలిస్ట్ జవ్వాది మురళీకృష్ణ రూ.10,500 విలువగల ఎనిమిది పరుపులను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలన్నారు. అనంతరం దాత జవ్వాది మురళీ మట్లాడుతూ.. ఇటీవల పాఠశాలను సందర్శించిన సందర్భంలో చెక్క మంచాలపై విద్యార్థులు పడుకోడాన్ని చూసి వారికి పరుపులను అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఆపదలో ఉన్న వారికి నిరుపేద విద్యార్థులకు, పేదలకు సేవా కార్యక్రమాలను చేస్తూ ఆర్థిక చేయూత అందిస్తున్నామని ఆయన అన్నారు. కొమరం భీమ్ విద్యాలయం విద్యార్థులకు పరుపులను అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గత ఏడాదిన్నర సంవత్సరంలో పేద విద్యార్థులకు, క్రీడాకారులకు, గోదావరి వరద బాధితులకు 3 లక్షలకు పైగా ఆర్థిక సహాయం చేసామని తెలిపారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్‌లోనూ కొనసాగించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జవ్వాది కుటుంబ సభ్యుడు శ్రీనివాసరావు, పటేల్ వెంకటేశ్వర్లు, రాంలక్ష్మణ్, కొమరంభీమ్ విద్యార్థి నిలయం బాధ్యులు సూర్యనారాయణ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా స్థాయిలో ఎంసెట్ మోడల్ పరీక్ష

సారపాక ప్రభాతవార్త:



గత రెండు సంవత్సరాలుగా ఎంసెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో టాప్ టెన్ కాలేజ్‌లో సీట్లు సాధిస్తున్న స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో మే లో జరగబోయే ఎంసెట్ ప్రవేశ పరీక్ష వ్రాయబోయే విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో ఈ ఎంసెట్ మోడల్ పరీక్షను భద్రాద్రి జిల్లా స్థాయిలో ఈనెల 9వ తేదీన ఆదివారం ఉదయం 9గంటలకు బ్రిలియంట్ కాలేజ్ సారపాక నందు నిర్వహించనున్నట్లు బ్రిలియంట్ కాలేజ్ ఛైర్మన్ బిఎన్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఎంసెట్‌కు అప్లై చేసి మేలో పరీక్ష రాసే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బిఎన్ఆర్ తెలిపారు. ఈ మోడల్ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచితంగా ఎంసెట్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో తెలియపరిచారు. ఈ మోడల్ పరీక్ష వ్రాయు విద్యార్థులు ఒక రోజు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోగలరు. పూర్తి వివరాలకు బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ ఫోన్ నెంబర్: 9866283566, 9705137128లకు సంప్రదించగలరు.

## ప్రార్థన మందిరాల్లో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



బూర్గంప హాడ్ మండలం లోని చర్చిలలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు న్విహించారు. సర్వ మానవాళి కోసం యేసు క్రీస్తు ప్రభువు సిలువుపై మరణం పొందిన రోజును పురస్కరించుకొని ఆయన ప్రార్ధన మందిరాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేసి, ప్రత్యేక గేయాలు ఆలపించారు. ఈ సందర్భంగా భారత దేశ రక్షణ కొరకు, ప్రపంచంలో శాంతి వర్ధిల్లాలంటూ పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అదే విధంగా సిలువపై యేసుక్రీస్తు ప్రభువువ పలికిన ఏడు మాటలను ఆయా ప్రార్ధన మందిరాలలో ప్రత్యేకంగా బోధించారు. బూర్గంపహాడ్ మండలంలోని బూర్గంపహాడ్, సారపాక, మోరంపల్లి బంజర, లక్ష్మీపురం, సోంపల్లి, పినపాక పట్టీనగర్, రెడ్డి పాలెం, ఇరవెండి తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు.

# జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## సింగరేణిలో ప్రవేటీకరణకు నిరసనగా నేడు ధర్నా

### హాజరు కానున్న ఎంఎల్ఏ దంపతులు

భూపాలపల్లి, ఎప్రిల్07, ప్రభాతవార్త



దేశంలోని బొగ్గు బ్లాకులను ప్రవేటీకరణ చేయటాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ ఆద్వర్యంలో శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమంను నిర్వహించుటకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద ఉదయం 10 గంటలకు జిల్లా వ్యాప్తంగా పిలుపు ఇచ్చిన నేపద్యంలో ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గండ్ర జ్యోతి హాజరు అవుతున్నందున సింగరేణి కార్మికులు, కార్మిక సంఘ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## టిఎస్‌పిఎస్సీ కమీషనర్‌ని భర్తరఫ్ చేయాలి

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద వైఎస్ఆర్‌టిపీ తెలంగాణ పార్టీ నాయకులు కాగడాల ప్రదర్శనను జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టిఎస్‌పిఎస్సీలో జరిగిన లీకేజీ ఇప్పటి వరకు ప్రభుత్వం సిట్టు దర్యాప్తు చేపట్టి నిమ్మకు నీరెత్తినట్లు దర్యాప్తు చేస్తుందని విమర్శించారు. సిట్ కాదు సిట్టింగ్ జడ్జీతో విచారణ చేపట్టి, కమీషనర్‌ను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మధూకర్ రెడ్డి, బిసిసెల్ అధ్యక్షుడు ఎడ్ల రమేష్, విద్యార్థి అధ్యక్షుడు కుసుమ రామకృష్ణ, గణపురం మండల పార్టీ అధ్యక్షుడు సదయ్య, ముదిరాజ్ జిల్లా నాయకులు సంతోష్ మోహన్, నరేష్, క్రాంతి, దేవేందర్, నరేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## అగ్నిబాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని ధర్మారం కొత్తగూడెం గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు దుమ్ముగూడెం బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిత్యావసర సరుకులు వంట సామాగ్రిని పంపిణీ చేశారు. ధర్మారం కొత్తగూడెం గ్రామంలో అగ్నిప్రమాదం సంబవించి కారం నాగమ్మ, కారం మంగరాజు, కారం లక్ష్మీపతి, కారం వెంకటేష్‌లకు చెందిన నాలుగు పూరిండ్లు అగ్నిప్రమాదం సంబవించి పూర్తిగా దగ్ధమైన సంగతి పాఠకులకు తెలిసిందే. కాగా దుమ్ముగూడెం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అన్నెం సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలను కలిసి వారిని నిత్యావసర సరుకులు, వంట సామాగ్రిని అందించారు. బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ప్రభుత్వ పరంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని వారు బాధితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కణితి రాముడు, ఎం.డీ.జానిపాషా, సర్పంచ్ తెల్లం రామకృష్ణ, మడకం నాగేంద్రబాబు, దామెర్ల శ్రీనివాస్, తంత్రపల్లి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా

**-ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్**

*మహబూబాబాద్, ఏప్రిల్07, ప్రభాతవార్త*



భారత రాష్ట్రసమితి ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని ప్రతి వార్డును అభివృద్ధి చేసి మహబూబాబాద్ మున్సిపాలిటీని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డితో కలసి పట్టణంలోని 23,25,26 వార్డులలో కలియతిరుగుతూ ప్రజల సాదక బాదకాలను తెలుసుకున్నారు. ఎక్కడెక్కడ సీసీరోడ్లు అవసరం ఉన్నాయో, డ్రైనేజీ కాలువలు అవసరమవుతాయే అడిగి తెలుసుకొని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ మున్సిపాలిటీకి మంజూరు చేసిన రూ.50కోట్ల ప్రత్యేక నిధల నుండి ప్రతి వార్డుకు రూ.50లక్షలు కేటాయించనున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఇందులో భాగంగా మున్సిపాలిటి కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు ఆహోర్నిశలు కృషిచేస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండే తెలంగాణలో పల్లెలు, పట్టణాలలో అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. గత 70ఏండ్లలో ఏ ప్రభుత్వం చేయలేని పనులను కేవలం 9సంవత్సరాల్లోనే సిఎం కేసీఆర్ చేసి చూపించారన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ప్రజలు బీఆర్‌ఎస్‌కే పట్టం కడుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎండి ఫరీద్, పట్టణ అధ్యక్షులు గద్దె రవి, గోగుల రాజు, ఫ్లోర్‌లీడర్ చిట్యాల జనార్ధన్, బీఆర్‌ఎస్ నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంపై ఇంత నిర్లక్ష్యమేల..?

*మరిపెడ, ఏప్రిల్07, ప్రభాతవార్త*



మరిపెడ మండలంలోని గిరిపురం- బుర్హాన్ పురం గ్రామాల మధ్య 365 జాతీయ రహదారి ప్రక్కన ఏర్పాటు చేసిన హరితహారం ప్లాంటేషన్ మొక్కలు శుక్రవారం పక్కన ఉన్న రైతులు ముళ్లపొదలకు నిప్పు పెట్టినట్లు సమాచారం. దీంతో పక్కనే ఉన్న హరితహారం పచ్చని చెట్లు మండలకు మాడిపోయాయి. చెట్లను నరికి చేనుకు దారి వేశారని ఈ సంఘటనను జాతీయ రహదారి వెంబడి వెళుతున్న వాహనదారులు ఫొటోతీసి షోషల్‌మీడియాలో పెట్టారు. దీంతో మండలంలో ఈ సంఘటన చర్చనియాంశంగా మారింది. ఇంతా జరుగుతున్న అధికారులు ఎవరూ కూడా స్పందించకపోవడం శోచనీయమని పలువురు అంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన హరితహారం పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పేరుతో లక్షలు ఖర్చుచేసి మొక్కలు నాటి చెట్లు పెంచుతుండగా ప్రభుత్వ లక్ష్యానికి కొంతమంది అధికారులు చెడ్డపేరు తెస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు. వేపుగా వచ్చిన పచ్చని చెట్లు నిప్పుకు మాడిపోతుండగా మరికొన్నింటిని పశువులు మేస్తున్నాయని ఫారెస్ట్ అధికారులు అటువైపు కన్నెతికూడా చూడడం లేదని, ఫారెస్ట్ అధికారులు అందుబాటులో ఉండడం లేదని వారి తీరుపట్ల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా హరితహారంలో నాటిన మొక్కలు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చేను కంచమేసే చందంగా ఫారెస్ట్ అధికారుల తీరు ఉందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి ఈ సంఘటన పట్ల నిర్లక్ష్యం చేసినవారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పేపర్ లీకేజ్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

*ఖిలావరంగల్, ఏప్రిల్07, ప్రభాతవార్త*



రాష్ట్రంలో జరుగుతున్న పేపర్ లీకేజిలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని యంసిపిఐయు జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఓంకార్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు పల్లె మురళి అధ్యక్షతన జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ.. టిఎస్‌పిఎస్‌పి పరీక్షలతోపాటు పదొవ తరగతి పరీక్షల ప్రశ్నపత్రాల లికెజిలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో ఏర్పడ్డ తెలంగాణలో కోటి ఆశలతో ఉద్యోగాలు చేస్తామని నిరుద్యోగులు కలలుకంటూ 2014నుండి ఇప్పటివరకు ప్రతి పరీక్షకు సన్నదమవుతూనే ఉన్నారని, వారి కలలు సాకారంచేసుకునేందుకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని అన్నారు. ఈ లికేజీలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వాహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెద్దరాపు రమేష్, గడ్డం నాగార్జున, పోతుగంటి కాశీ, సావిత్రి, బండారి చిరంజీవి, నర్ర ప్రతాప్, జన్ను రమేష్, బాను, పిట్టల సాయికుమార్, గడ్డం రాజు, ప్రణయ్, రామ్మోహన్, వంశీ, ప్రసాద్, నాగరాజు, సాయిరాం, వినోద్, వేణు, సందీప్, గీత, అమూల్య, ఐశ్వర్య, సుంచు జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు

*ఇల్లెందు, ప్రభాతవార్త :*




రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఇల్లెందు పట్టణంలోని ముస్లిం సోదరులకు ఇల్లెందు ఎమ్మెల్యే శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఇల్లెందు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లోని ఐతా పంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముస్లిం మహిళలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆనందోత్సవాలతో రంజాన్‌ను జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇస్లాం మతంలో రంజాన్ మాసంకు విశేష ప్రాధాన్యత ఉందని, ధాన ధర్మాలకు ప్రతీకగా నిలుస్తుందని, కఠినమైన దీక్షలతో శరీరం ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతో పాటు సర్వ పాపాలు దహించుకు పోతాయని ముస్లిం మత పెద్దలు చెబుతుంటారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ముస్లిం మైనార్టీలకు సంక్షేమ రంగంలో పెద్ద పీట వేస్తుందని తెలిపారు. ముస్లింల షాదీ ఖానా కొరకు స్థలాన్ని ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ ఇఫ్తార్ విందులో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సయ్యద్ జానీపాషా, ఘాజి, వ హబీబ్, ముతవల్లి, కౌన్సిలర్ ఆజాం, మహమ్మద్ మసూద్ రబు, నయీమ్, పాషా, శ్రీనివాస్‌రెడ్డి, ఉమాదేవి, పాల్గొన్నారు.





మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు



## 14వరకు న్యాయ వారోత్సవాలు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్07, ప్రభాతవార్త*

సిఐటియు వ్యవస్థాపక అధ్యక్షుడు బిటి రణధివే వర్ధంతి నుండి భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి అయిన ఏప్రిల్ 14 వరకు న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ తెలిపారు. శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కుల వివక్షత, అణిచివేత, దోపిడి, మతోన్మాదానికి వ్యతిరేకంగా జిల్లాలో విస్తృతంగా ప్రచారం నిర్వహించనున్నట్లు పెర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చి మనువాద సిద్దాంతాన్ని అమలులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవడం, మనువాదాన్ని మట్టుబెట్టేందుకు ఆర్థిక పోరాటాలతో పాటు సామాజిక పోరాటాలు కూడా జమిలిగా నిర్వహిస్తామని తెలిపారు. అందులో భాగంగానే మహనీయుల జయంతులు, పాదయాత్రలు, సెమినార్‌లు నిర్వహిస్తామని కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు సమ్మెట రాజమౌళి, కుమ్మరికుంట్ల నాగన్న, చింత మౌనిక, గుగులోతు సరోజ, దాసరి మల్లేష్, వల్లాల వెంకన్న, కొండా ఉప్పలయ్య, వెలిశాల సుధాకర్, తోట శ్రీను, రాంబాబు, స్నేహబిందు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కమిటీలను నియమించాలి



*మహబూబాబాద్, ఏప్రిల్07, ప్రభాతవార్త*

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీ కమిటీలను నియమించాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడవల్లి కృష్ణ తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చంద్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన సమావేశంలో మండల కమిటీలు, పట్టణ కమిటీలు, పార్టీ అనుబంధ సంఘాల కమిటీలు ఏప్రిల్ 20లోగా వేయాలని నియోజకవర్గ ఇంచార్జులను పార్టీ ఆదేశించినట్లు ఆయన పెర్కొన్నారు. అంతకుముందు ఏర్పాటు చేసిన కమిటీలు పూర్తిగా రద్దు అయినట్లు ఆయన తెలిపారు. పార్టీ కమిటీలల్లో అవకాశం కావాలనే ఆసక్తి ఉన్నవారు మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ నాయకులు అర్హత వివరాలతో పాటు ధరఖాస్తులను సమర్పించాలన్నారు. ఈ సమావేశంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, ఎఐసిసి ఆదివాసి గిరిజన జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ తేజావత్ బెల్లయ్యనాయక్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ నాయకులు భూక్య మురళినాయక్, జాటోతు రాంచంద్రునాయక్, లూనావత్ రాధ, నెహ్రూనాయక్, దస్రునాయక్, తోట వెంకన్న, మండల నాయకులు మారబోయిన వెంకటేశ్వర్లు, ఆవుల శ్రీనివాస్, గుగులోతు నరేష్ వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేబుల్ మాయంపై సమగ్ర విచారణ చేపట్టాలి

*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :*

సింగరేణిలో రూ.60 లక్షల విలువైన కాపర్ కేబుల్ మాయమైన విషయంపై సమగ్ర విచారణ జరిపించాలని టీఎంఆర్‌పీఎస్ ఇల్లెందు పట్టణ అధ్యక్షులు టేకుమట్ల దుర్గాప్రసాద్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ విషయమై కేంద్ర హోం శాఖ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రులకు, సీబీఐ అధికారులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర గవర్నర్‌లకు ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. చోరీ విషయమై సంగరేణి అధికారులు ఇప్పటి వరకు నోరు మెదపకుండా ఎందుకు మౌనం వహిస్తు న్నారని ప్రశ్నించారు.

# తొర్రూరు వార్త

## పోలీసుల వాహానాల తనిఖీ



నెల్లికుదురు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త
వాహాన ఛోదకులు వాహానానికి సంబందించిన అన్ని ధృవీకరణ పత్రాలు తమ వెంట ఉంచుకుని, అతివేగానికి స్వస్తిచెప్పి పరిమిత వేగంతో గమ్యాన్ని సురక్షితంగా చేరుకోవాలని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ వాహాన ఛోదకులకు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సెక్రెట్‌హార్ట్ పాఠశాల శివారులోని మహబాద్,నెల్లికుదురు రోడ్డుపై వాహాన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వాహానాలను తనిఖీ నిర్వహించి వారివారి వాహానాల ధృవీకరణ పత్రాల ఆదారంగా పెండింగ్‌లో ఏమైనా చలాన్లు కట్టకుండా ఉన్నారా ? ఇన్సు రెన్సు, పొల్యుషన్, వాహాన ఛోదకునికి డ్రైవింగ్ లైసెన్సు ఉన్నదా..! అనే విషయాలపై క్షుణంగా తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత తూటి వెంకట్‌రెడ్డికి పితృవియోగం



నెల్లికుదురు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త
సిపిఐ మండల సహాయ కార్యదర్శి తూటి వెంకట్‌రెడ్డి తండ్రి రాఘవరెడ్డి (82) అనారోగ్యంతో మండలంలోని వెంకటాపురంలో శుక్రవారం మృతి చెందాడు. కాగ మృత దేహాన్ని సిపిఐ మహబాద్ నియోజకవర్గ ఇంచార్జీ భామనపల్లి అజయ్ కుమార్ సందర్శించి పూలమాల వేసి ఘన నివాళ్ళర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి వరిపెల్లి వెంకన్న, జిల్లా పార్టీ నాయకులు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, డిఎచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర శ్రావణ్, గీతా పనివారల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకన్న, చిర్ర సత్యనారాయణ,లింగ్యానాయక్‌తోపాటు పార్టీ నాయకులు, భందుమిత్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం



నెల్లికుదురు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త
మండలంలోని నైనాల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆకుల మల్లేష్ ఆకస్మాత్తుగా గుండెపోటుతో ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. కాగ మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో రూ.15వేలను ఆర్దిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ మండల అధ్యక్షులు యాసం రమేష్, గ్రామపార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల ఉపేందర్, ప్రధాన కార్యదర్శి శివార్ల కొంరయ్య, సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, దండంపెల్లి వెంకటసాయిలు, పెరుమాండ్ల సూరయ్య, ఎస్ఎంసి చైర్మెన్ ఆవుల సాయిమల్లు, ఆకుల మల్లేష్, వరదోలు యాకయ్య,పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి : సిపిఎం

నెల్లికుదురు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త
ప్రభుత్వ స్థలాల్లో పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో కలిసి స్థానిక విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ప్రభుత్వం ఇండ్లులేని పేదలకు ఇండ్ల స్థలాలను పంపిణీ చేస్తున్నమంటుందన్నారు. కానీ నేడు మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా, పేదలకు మాత్రం ఇండ్ల స్థలాలు పంపిణీ చేయడం లేదని, ఈ క్రమంలో శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ స్థలంలో ఇండ్లు వేసుకున్న పేదలను అధికారులు, పోలీసులు అడ్డుకోవడం శోచనీయమన్నారు. అదే విదంగా మండల కేంద్రంలోని 317సర్వే నెంబర్ భూమిని పూర్తిగా సర్వే చేయించి,మిగులు భూమి ఎంత ఉందో తేల్చి పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు, తోట



నర్సయ్య, పుల్లయ్య, భూక్య బిక్షపతి,జెల్లా వీరెంకులు, ఏర్పుల ఉప్పలయ్య, బాణాల యాకయ్య, తూళ్ళ ఉపేందర్, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూంలు కేటాయించాలి



తొర్రూరు రూరల్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త
రాష్ట్రంలో ఇల్లులేని నిరుపేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల కట్టించి ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్)ప్రజాపంద ఉమ్మడి వరంగల్‌జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మాటల వరకే పరిమితమైందని చేతల్లో శూన్యం అన్నారు. పార్టీ రాష్ట్రకమిటీ పిలుపులో భాగంగా ఇల్లులేని నిరుపేదలను గుర్తించేందుకే ఏప్రిల్ 6 నుండి 19వరకు గ్రామాలల్లో సర్వే చేయనున్నట్లు ఆయన పెర్కొన్నారు. అర్హులైన వారితో కలసి 23న మండలకేంద్రంలో, 23న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. డబుల్‌బెడ్‌రూం ఇల్ల కోసం మండలాల్లో జరిగే సర్వే కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, సానుబూతిపరులు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు ఇరుగు అనిల్, ఫైండ్ల యాకయ్య, కందాల రంగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవైష్ణవ సంఘం భవనానికి కృషిచేయాలని

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 7, ప్రభాతవార్త
తొర్రూరు డివిజన్ కేంద్రంలో దత్తాద శ్రీవైష్ణవ సంఘం భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించి, నిర్మాణానికి కృషిచేయాల కోరుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును కల్సిన నేపద్యంలో మంత్రి సాను కూలంగా స్పందించినట్లు మున్సి పాలిటీ వైస్ చైర్మెన్ జినుగ సురేందర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని సమత డిగ్రీ కళాశాల ఆవరణంలో దాత్తద శ్రీవైష్ణవ సంఘం పాలకూర్తి నియోజకవర్గం ఎన్నికను సురేందం



రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ....దాత్తాద శ్రీవైష్ణవులు పూర్వం నుండి ప్రతి గ్రామంలో పంతుల్లుగా, వైద్యులుగా, అయ్యా గార్లుగా ఎంతో సేవలు అందిస్తున్నారన్నారు. ప్రముఖ కవి చిన్నయసూరి వీరి కులంవాడే కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొ న్నారు.

# టెట్ పరీక్ష నిర్వహించాలి



తొర్రూరు రూరల్, ఏప్రిల్ 07, ప్రభాతవార్త
రాష్ట్రంలో టెట్ పరీక్ష నిర్వహించిన సంవత్సరం అవుతుం దని వెంటనే టెట్ పరీక్ష నిర్వహి ంచాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ధర్మారపు పవన్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. విద్యాశాఖ నిబంధనల ప్రకారం టెట్ పరీక్ష సంవత్సరంలో రెండుసార్లు నిర్వహించాలని, గత సంవత్సరం నుండి ఇంతవరకు నిర్వహించలేదని పరీక్ష కోసం లక్షల మంది విద్యార్థులు వేచి ఉన్నారని అన్నారు. టెట్ నిర్వహించకుండా డైరెక్ట్‌గా టిఆర్‌టి నిర్వహిస్తే లక్షల మంది విద్యార్థులు పరీక్ష వ్రాసే అవకాశాన్ని కోల్పోతారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గురుకుల నోటిఫికేషన్‌ను రద్దుచేసి వెంటనే టెట్‌నోటిఫికేషన్ ఇవ్వాలని లేని పక్షంలో విద్యాశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఏజెన్సీ పోలీస్‌స్టేషన్లు సందర్శించిన ఎస్పీ

**గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో మావోయిస్టుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ స్థానిక పోలీసు అధికారులను ఆదేశించారు. ఏజెన్సీ లోని గూడూరు, కొత్తగూడ, గంగారం పోలీస్‌స్టేషన్లను శుక్రవారం జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సందర్శించారు. అనంతరం గూడూరు సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన స్థానిక పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏజెన్సీలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతల పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా జరుగుతున్న నేరాల గురించి తెలుసుకున్న ఎస్పీ వాటి నివారణ గురించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని వివరాలు సేకరించారు. నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పలు సూచనలు చేసారు. రాబోవు ఎన్నికల దృష్ట్యా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గ్రామాల్లో వాహన తనిఖీలు, కార్డన్‌సెర్చ్‌లు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో గస్తీ పెంచి ప్రజలతో మమేకం కావాలన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. పాత నేరగాళ్లపై నిఘా ఉంచాలన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని నిరుద్యోగ యువకుల కోసం త్వరలో గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. కొత్తగూడ, గంగారం మండలాల పరిధిలో మావోయిస్టుల ఆచూకీ తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో నిఘా ఏర్పాటు చేసి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చూసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐ యాసిన్, ఎస్ఐలు రాణాప్రతాప్, నగేష్ పాల్గొన్నారు.



# క్రీడలతోనే మానసికోల్లాసం..!

**గంగారం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

క్రీడల వల్ల యువతకు మానసికోల్లాసం లభిస్తుందని, స్నేహభావం పెంపొందుతుందని గంగారం ఎంపిపి సువర్ణపాక సరోజన, జెడ్పీటీసీ ఈసం రమ అన్నారు. స్థానిక ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో నాలుగు జిల్లాల స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలను గత నెల 9న ప్రారంభించగా శుక్రవారం నాటితో ముగిసాయి. ఫైనల్స్‌లో అందెలగూడెం అంత్యంత ప్రతిభను ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచింది. క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి, జెడ్పీటీసీలు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసారు. మొదటి బహుమతి పొందిన టీంకు రూ.20 వేలు, ద్వితీయ బహుమతి పొందిన టీంకు రూ.10వేల నగదు పురస్కారం అందజేసారు. ఈ మొత్తాన్ని బూర్క సుబద్ర, లక్ష్మయ్య, ధనసరి లక్ష్మయ్యల స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు అందజేసారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర్క యాదగిరి, సర్పంచ్ చింత సారక్క, జెజ్జరి నర్సింహరాములు



# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్..!

### -ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ అని ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ముప్పై రోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలను చేపట్టడం చాలా గర్వించదగ్గ విషయం అన్నారు. అంతేగాక రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని సూచించారు. ఇఫ్తార్ విందును ఏర్పాటు చేసినందుకు గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల శ్రీధర్‌రెడ్డికి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్‌జలాల్‌ోద్దీన్, ఉపాధ్యక్షులు మహమ్మద్ ఖాదర్, ఇమామ్‌సాబ్, మహమ్మద్ ఇంతెసార్‌ఆలం, మహమ్మద్ రహిమోద్దీన్, మహమ్మద్ అంకూస్, షరీఫ్, అక్రమ్, నజీర్, యాకుబ్, మౌలానా, రాజ్‌మహమ్మద్, బందె అలీ, సర్వర్, ఇమ్రాన్, మదార్, దస్తగీర్, తదితరులు పాల్గొన్నారు.



## మాలల ఆత్మగౌరవ సమ్మేళనానికి తరలిరండి



**గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

ఈనెల 11న నెల్లికుదురులో జరగనున్న మాలల ఆత్మగౌరవ సమ్మేళనానికి మాలలు భారీ సంఖ్యలో కదలి రవాలని జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గుర్రాల లింగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జం రమేష్ కోరారు. గూడూరులో శుక్రవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. దళితబంధు అందరికీ అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే అంశంతో పాటు రాజకీయంగా మాలలను బలోపేతం చేయడం, సామాజిక ఉద్యమాలలో బిసిలను కలుపుకొని రాజకీయ ఉద్యమం చేయడం వంటి అంశాలపై ఆత్మీయ సమ్మేళనంలో అతిథులు ప్రసంగిస్తారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు చీదరు హరీష్‌తో పాటు చదల యాకాంతం, అనపర్తి వీరన్న, వెంకన్న, మహేష్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**గూడూరు, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

గూడూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఈనెల 8న నిర్వహణ పనులు జరుగుతున్నందున ఈ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎఇ ప్రణీత్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 6.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు దీనిని గమనించి సహకరించాలని కోరారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు



**కేసముద్రం, ఏప్రిల్ 7, ప్రభాతవార్త**

శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని మహబూబాద్ రూరల్ సిఐ బానోతు రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. శాంతి భద్రలకు విఘాతం కలిగించకుండా, సత్ప్రవర్తనతో ఉండాలని లేనియెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కొగిల తిరుపతి పాల్గొన్నారు.

# సోదర భావానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

### - టిపిసిసి ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విజయరమణా రావు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పవిత్ర రంజాన్ హిందూ,న ముస్లిం సోదరులు సమైక్యంగా పాల్గొనే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి, సోదర బావానికి ప్రతీకగా నిలుస్తున్నాయని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింత కుంట విజయ రమణా రావు అన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని



శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంబి గ ఆర్డెన్ డీసెంట్ ఫంక్షన్ హాల్‌లో ముస్లిం సోదరులకు, ముస్లిం మహిళల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందుకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ముందుగా ముస్లిం మత పెద్దలతో కలిసి విజయరమణ రావుపావని దంపతులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, సి.సత్యనారా యణ రెడ్డి, వేముల రామ్మూర్తి, భూషణవేణి సురేష గౌడ్, గోపగాని సారయ్య గౌడ్, సయ్యద్ మస్రత్, నూగిల్ల మల్లయ్య, మినుపాల ప్రకాష్ రావు, అంతటి అన్నయ్య గౌడ్, బూతగడ్డ సంపత్‌తోపాటు తదితరులున్నారు.

# వాడగళ్ల వానకు పలు గ్రామాల్లో భారీగా నష్టం





**కొత్తగూడ, ఏప్రిల్ 7, ప్రభాతవార్త** మండలంలోని దుర్గారంలోని గుండ్రపల్లిలో, వేలుబెల్లి, ముష్మి, గ్రామపంచాయతీలోని పలు గ్రామల్లోని శుక్రవారం సాయంత్రం ఈదురు గాలితో అకాలవర్షం పడడంతో విద్యుత్ స్థంబాలు విరిగిపోయాయి. ఇండ్లపై కప్పులు రేకులు పూర్తిగా లేకుండా లేచి రోడ్డున పడ్డాయి. దీంతో ఇంట్లోని సామాగ్రి తడిపోవడంతో రాత్రి ఎలా తలదాచుకోవాలి అని భయంతో బాధితులు చెప్పుతున్నారు. వెంటనే బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# బమ్మెరలో బౌద్ధ, జైన ఆనవాళ్లు..





**పాలకుర్తి, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** బమ్మెర గ్రామం అతి ప్రాచీనమైన, నాగరికత పొడవునా ప్రాముఖ్యం గల గ్రామంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి అన్నారు. బమ్మెర గ్రామాన్ని పరిశోధించి శిలాయుగ సంస్కృతితోపాటు బౌద్ధ, జైన చారిత్రక ఆధారాలను గుర్తించారు. బమ్మెర గ్రామంలో బీ.సీ.ఏ 5వేల సంవత్సరాల కిందటి ఆదిమానవులు జీవించినట్లు తెలుస్తుందని, బమ్మెర చెరువు మత్తడిపైభాగంలో విశాలమైన పరుబండపై అనేక సంఖ్యలో గ్రూప్స్ ఉన్నాయన్నారు. ముడిరూపంలో ఉన్న శిలలను పగులగొట్టి చేతిలో ఇమిడేంత పరిమాణంలోకి తెస్తారని, వీటిని రాతిపనిముట్లుగా తయారు చేసుకునే క్రమంలో పదును పెట్టుకోవడం, నునుపుగా తయారు చేసుకోవడానికి పూనుకున్నప్పుడు శిలల ఉపరితలంపై పదేపదే రాకడంవల్ల లోతైన బద్దులు ఏర్పడుతాయని ఆయన తెలిపారు. పురావస్తు పరిభాషలో వీటిని గ్రూప్స్ అంటారని,ఆ కాలంలో సాగుచేసిన పొలాలు పరువు బండపక్కన ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించబడిందన్నారు. దంచడానికి, నూరడానికి ఉపయోగపడే ఒక రాతిపనిముట్టు ఇక్కడ లభించిందని, ఈ గుట్టనుంచి ఆదిమానవులు శిలను తొలచిపెద్దపెద్ద సమాధులు నిర్మించారని, శివాలయం, పోతన సమాధి,పోతన నీరుతోడిన బావి పరిసరాలలో గతంలో ఉండే సమాధులన్నీ సాగులో భాగంగా కనుమరుగైనవన్నారు. బమ్మెర గడి నుంచిచెరువు వైపుకు వెళ్లే తోవలో ఇంటి గోడలకు నవీనుసుల యొక్క బృహత్ శిలాయుగం నాటి ఎరుపురంగు కుండ పెంకులు ఉన్నాయన్నారు. శివాలయం ముందు మూడు నిలువురాళ్లు ఉన్నాయని, ఇవి బృహత్ శిలాయుగానికి చెందినవన్నారు. చెరువుగట్టునే కమ్మరివాడ ఉందని, అనంత కాలంలో శాతవాహనుల కాలం నాటి బౌద్ధ ఆయకస్తంభం యొక్క శకలాలు కొనుగొనబడ్డాయని వీటిని ప్రసిద్ధ చరిత్ర పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి ప్రాథమికంగా ధ్రువీకరించారన్నారు. బమ్మెర సమీప గ్రామంలో ఉన్న గూడూరులోబౌద్ధ స్థూపం ఉన్నట్లు గతంలో ఇదే పరిశోధకుడు తెలియచేశారన్నారు. బమ్మెరలోని శివాలయం చాళుక్యుల కాలం నాటిదని తెలుస్తుందని, 16స్తంభాలతో నిర్మించిన దేవాలయం ఇది అని, దక్షిణముఖ ద్వారం కాలదని, ఆలయంపై భాగంలో చాళుక్యులనాటి గ్రానైట్ శిలతో కూడిన నంది విగ్రహం ఉందన్నారు. నందికి కింద వేదిక కూడా నిర్మించబడిందని, ఆలయంపై భాగంలోకి చేర్చడంలో ఉద్దేశం ఏమిటో తెలియదన్నారు. చెరువు మత్తడి పరువు బండపై బలపం రాయికి చెందిన బైరవి శిల్పం జైన యక్షిని శిల్పం పక్క పక్కనే ఉన్నాయని, ఈ విగ్రహాలు అరుదైనవన్నారు. బైరవిశిల్పం దిగంబరంగా ఉందని, పాలిండ్లు కిందకి జారి ఉన్నాయి. ఇదే పరిశోధకుడు గతంలో కాజిపేట రైల్వేస్టేషన్ పరిసరాలలో బైరవి శిల్పం వెలుగులోకి తెచ్చారన్నారు. జైన యక్షిని శిల్పం యవ్వనం సౌందర్యంతో ఉన్నదని,తలభాగం పూర్తిగా ధ్వసమైందన్నారు. అనేక ఆభరణాలతో పాటు పాలిండ్ల మధ్యనుంచి ఒకహారం చెక్కబడిందని, గతంలో పరిశోధకుడు రెడ్డిరత్నాకర్‌రెడ్డి లింగాలగణపురం మండలం నేలపోగుల గ్రామంలో జైన యక్షిణి శిల్పాలను పత్రికా ముఖంగా ప్రకటించారు. స్మారక మందిరం అనుకుని ప్రాచీన వైష్ణవ ఆలయం ఉన్నట్లు తెలుస్తుందని, ఎనిమిది అడుగుల ఎత్తైన ద్వారం ఉంది. లలాటబింబంగా తిరునామం ఉంది. సీతారామచంద్రులు పాదాలబద్దఉంది, ద్వారం ముందు అళ్వారు విగ్రహంఉందని, ఈ చారిత్రక ఆధారాలను బట్టి పోతన కాలంనాటికే శివాలయం రామాలయం ఉన్నట్లు తెలుస్తుందన్నారు. ఇక్కడే కత్తులు లేదా భూమిని దున్నే నాగలికి అమర్చే కర్రులు చెక్కిన రాతి పలకులు ఉన్నాయని, మత్తడిపై ఉన్న పోచమ్మ గుడిలో ఒక వీరుడి చిన్న శిల్పం ఉందని, పురావస్తులోతైన పరిశోధన చేయల్సి ఉందన్నారు. బమ్మెరలో గ్రామీణ మ్యూజియం ఏర్పాటు చేస్తే ఈ చారిత్రక ఆధారాలకు రక్షణ దొరుకుతుందని, బమ్మెర పర్యాటక అభివృద్ధిలో గుట్ట సుందరమైన చెరువు కట్ట మత్తడి పరిసరాలను చేరిస్తే పర్యాటకులుసేద దీరడానికి వీలుగా ఉంటుందని ఆయన తెలిపారు.

# మండుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి..)

రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు మాత్రం ఎండను లెక్కచేయకుండా నిత్యం తమ పనులల్లో నిమగ్నమవుతున్నారు. దీంతో కొంతమందికి వడదెబ్బ సొకి ఆసుపత్రి పాలవుతున్నారు. రోడ్డుకు ఇరువైపుల తొపుడుబండ్లలో పండ్లు, కూరగాయాలు విక్రయిస్తేనే పూటగడుస్తుందని చిరువ్యాపారులు వాపోతున్నారు. అక్కడక్కడా చలివేంద్రాలు ఉన్నప్పటికీ అవి ప్రజల దాహర్తిని తీర్చలేకపోతున్నాయి. గ్రామాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలు కూడా తమ ఎండ వేడికి తట్టుకోలేక తమ ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. రానున్న రెండు నెలలు ఇదే పరిస్థితి ఉండడంతో ప్రజలు ఎంతో జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

**తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

ప్రజలు అత్యవసరంగా బయటకు వెళ్లాల్సి వస్తే తమ వెంట గొడుగు, తలపై తలపాక లేక టోపి, తెల్లటి దుస్తులు ధరించాలని, తమ వెంట , మంచినీరు తీసుకెళ్లాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇంటికి తిరిగి రాగానే నిమ్మకాయ రసం గాని, మజ్జిక గాని తీసుకోవాలంటున్నారు. బయటకు వెళ్లే ముందు ఉల్లిగడ్డ తీసుకెళ్లాలని, ఎండవేడి ఎక్కువైతే దాని వాసన పీల్చడం వలన కొంతమేరకు ఉపశమనం పొందవచ్చంటున్నారు. దూరప్రయాణాలు ఉంటే వాయిదా వేసుకోవాలని, అత్యవసరమైతే ఉదయం 10గంటల లోపే వెళ్లాలని, తిరిగి సాయంత్రం 5తర్వాతనే ప్రయాణాలు చేసుకోవాలని కోరుతున్నారు. ఒఆర్ఎస్, పండ్ల రసాలు, బాదం, పిస్తా, జీడి వంటి పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. ప్రజలకు ఎండదెబ్బ వలన వాంతులు, విరోచనాలు తదితర ఎమైనా ఇబ్బంది కలిగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని వారు కోరుతున్నారు.



# ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీ

## జెండా ఊపి ప్రారంభించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



**ములుగు జిల్లా ప్రభాతవార్త:** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ.. ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, మంచి అలవాట్లు పాటించాలని, పరిశుభ్రత పాటించాలని, ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రత ఉండేలా చూసుకోవాలని కోరారు. ప్రతి ఒక్క వ్యక్తికి ఆరోగ్యంగా ఉండడం ఒక ఆస్తిలా భావించాలని ఆరోగ్యమే మహాభాగ్యం అని తెలిపారు. చిన్నారులకు టీకాలు తప్పకుండా ఇప్పించాలని, తద్వారా జబ్బులు రాకుండా పిల్లలు రక్షించబడతారని, పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను వాటి ద్వారా అందుతున్న సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని, గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవం కోసం సేవలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే పాటించాలని, తద్వారా దోమల వృద్ధి నివారించబడుతుందని, మలేరియా వ్యాధి వ్యాప్తి రాకుండా నివారించవచ్చని తెలిపారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇది మన అందరి బాధ్యత అని తద్వారా క్రిములు కీటకాలు వృద్ధి చెందకుండా నివారించబడుతుందని తెలిపారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబమని, కుటుంబ నియంత్రణ దంపతులు పాటించాలని, బిడ్డ బిడ్డకు మధ్య ఎడమ పాటించాలని, ఇద్దరు పిల్లలు తర్వాత సంతానం అసలే వద్దు అని అనుకున్న దంపతులు మగవారికి ఎన్ఎస్‌వి వ్యాసక్తమీ ఆపరేషన్, స్త్రీలకు టు బెక్టమి ఆపరేషన్ పాటించాలని తెలిపారు. వివాహ వయస్సు వచ్చిన తర్వాతనే ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేయాలని, బాల్య వివాహాలు చేయకూడదని తెలిపారు. ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని, క్షయ వ్యాధి నిర్ధారణ అయితే వెంటనే చికిత్స తీసుకోవాలని, ప్రభుత్వం ద్వారా ఉచితంగా చికిత్స ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో తిరుపతయ్య, సిహెచ్ఓ దుర్గారావు, సంపత్ రావు, రాయిని గూడెం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను ధనుకులకు దోచిపెడుతున్న ఘనుడు మోడీ : ఎమ్మెల్యే

**సంగెం, ఏప్రిల్ 7 ప్రభాతవార్త :** దేశ సంపదను ధనికులకు దోచిపెడుతున్న ఘనుడు మోడీ అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గం సంగెం మండల బీఆర్ఎస్ పార్టీ నాయకుల ముఖ్యకార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో గీసుకొండ మండలపరిధిలో నిర్వహించిన సమ్మేళన కార్యక్రమానికి ఎమ్మెల్యే ధర్మారెడ్డి హాజరై మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ ధనిక సంస్థలకు దోచిపెడుతుందని, నిరుపేద వర్గాలను మోసం చేస్తుందని దేశంలోని సామాన్య కుటుంబాలపై భారం మోపిన ఏకైక ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని ఆయన దుయ్యబట్టారు. అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళ్లుతున్న తెలంగాణ రాష్ట్రంపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్‌పార్టీకి మూలబలాలు కార్యకర్తలనేనని, రాబయే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయభేరి మోగించడానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా సిద్ధంగా ఉండాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలదేనని, ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, ప్రతిపక్షాల బూటకపు విమర్శలను తిప్పికొట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కరజుగుత్త రమాగోపాల్, వాసం రజిత సాంబయ్య, గుగులోతు మంగ్యానాయక్, వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రంగరాజు నర్సిహస్వామి, సంగెం మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గుండేటి బాబు, మండల నాయకులు రంగరాజు శ్యాంసుందర్, రంగరాజు అశోక్, వనందన్‌రాజ్, బత్తుల బక్కయ్య, హింగె చిరంజీవి ఇటికాల లక్ష్మణ్‌రావు, రంగరాజు రవికాంత్, బత్తుల శ్రీనివాస్‌యాదవ్, అప్పెనాగర్జున శర్మ, యాంసాని వెంకటేశ్వర్లు, మేకల అనిల్, బానోసాంప్లానాయక్, బి.మోహన్‌నాయక్, మోడెం వేణుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

